AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య  సంచలన దినపత్రిక

సంపుటి : 03  సంచిక : 153  చీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య  పేజిలు : 08,  శనివారం 12-07-2025  సెల్ : 9440912389, 9490315559  వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




పాకిస్థాన్ దాడిలో భారత్‌కు నష్టం కలిగిందన్న విదేశీ మీడియా ప్రచారంపై స్పందించిన అజిత్ దోవల్



గోదావరికి భారీగా వరద నీరు... కంట్రోల్ రూం నెంబర్లు ఇవే!

## నేను ఎక్కడికీ వెళ్లను, ఇక్కడే ఉంటాను.



- ఇటీవల వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు
- పారిపోయానన్న ప్రచారాన్ని ఖండించిన ప్రసన్నకుమార్ రెడ్డి
- కావాలంటే ఇప్పుడే అరెస్ట్ చేసుకోవచ్చంటూ పోలీసులకు సవాల్ మిగతా 2లో

## హిందీ దేశ భాష అని చెప్పడానికే అలా చేశాను

**దేశ సరిహద్దులు దాటితే హిందీ రాజ్య భాషగా ఉపయోగపడుతుంది**

**తమిళనాడుకు చెందిన అబ్దుల్ కలాం మిస్సైల్ మ్యాన్ అయ్యారు**

ఒకేచోట వంట.. 12 పాఠశాలలకు రుచికరమైన భోజనం

పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్‌కు పవన్ అభినందనలు

వ్యాపారాలకేమో హిందీ కావాలి... మరి హిందీ నేర్చుకోవడానికి ఇబ్బంది ఏంటి?: పవన్ కల్యాణ్

హైదరాబాదులో రాజ్య భాషా విభాగ స్వర్ణోత్సవ వేడుకలు

హాజరైన ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

హిందీ దేశ భాష అని వెల్లడి

హిందీ నేర్చుకుంటే మరింత బలపడతామని స్పష్టీకరణ

రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీసుకొస్తున్న సంస్కరణలు చక్కటి ఫలితాలను ఇస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు మెరుగవుతున్నాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రశంసించారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి మార్గదర్శకత్వంలో విద్యా వ్యవస్థలో వస్తున్న సానుకూల మార్పులకు కడపలో ఏర్పాటైన 'స్మార్ట్ కిచెన్' ఒక ఉదాహరణ అని ఆయన పేర్కొన్నారు.

గతంలో కడప మున్సిపల్ కార్పొరేషన్ హైస్కూల్‌లో జరిగిన మెగా పేరెంట్ టీచర్స్ సమావేశంలో పాల్గొన్నప్పుడు, జిల్లా కలెక్టర్ సూచించిన 'స్మార్ట్ కిచెన్' ఆలోచన తనను ఎంతగానో ఆకట్టుకుందని పవన్ కల్యాణ్ గుర్తుచేసుకున్నారు.

రాష్ట్ర విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ తీసుకొస్తున్న సంస్కరణలు చక్కటి ఫలితాలను ఇస్తున్నాయని, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రమాణాలు మెరుగవుతున్నాయని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ప్రశంసించారు. మిగతా 2లో



## గురజాడ చెప్పిన స్ఫూర్తితో ముందుకెళ్లాలి




- జనాభా నియంత్రణ కాదు.. నిర్వహణ చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా వెలగపూడిలోని సచివాలయం వద్ద ప్రభుత్వం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించింది.
- జనాభా అనేది భారం కాకుండా ఆస్తిగా భావించే కాలం వచ్చిందని వ్యాఖ్యానించారు. మిగతా 2లో

## బలూచిస్తాన్‌లో మరో ఘోరం.. ఐడీ కార్డు చూసి ప్రయాణికుల్ని కాల్చేశారు!




బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో ఘోరం జరిగింది. బస్సుల్లో వెళ్తున్న కొందరిని తుపాకులతో వచ్చిన దుండగులు అపహరించారు.

బలూచిస్తాన్ ప్రావిన్స్‌లో ఘోరం జరిగింది. బస్సుల్లో వెళ్తున్న కొందరిని మిగతా 2లో

## హమాస్‌కు ఇది హనీమూన్ పీరియడ్

ఇజ్రాయెల్, హమాస్ మధ్య కాల్పులు విరమణ ఒప్పందం విషయమై ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు సంచలన వ్యాఖ్యలు చేశారు.



టెలీ అవీవ్: ఇజ్రాయెల్, హమాస్ మధ్య కాల్పులు విరమణ ఒప్పందం విషయమై ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు సంచలన వ్యాఖ్యలు చేశారు. 60 రోజుల పాటు మిగతా 2లో

## నా ప్రాణాలకు ముప్పు నిజమే: ట్రంప్

తన ప్రాణాలకు ముప్పు ఉన్న మాట నిజమేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు.



వాషింగ్టన్: తన ప్రాణాలకు ముప్పు ఉన్న మాట నిజమేనని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చెప్పారు. డ్రోన్ దాడి చేసి ట్రంప్‌ను అంతం చేస్తామంటూ మిగతా 2లో

## నిజమే.. మేం జాగీరుదారులం కాదు



- కాపలాదారులం.. తెలంగాణ తల్లి వాకిట జాగిలాలం
- భుజాలు తడుముకొని రాధాకృష్ణ నేరాన్ని అంగీకరించారు
- కులచట్రంలో ఇరుక్కుని ఉండటమే ఆయన మరుగుజ్జుతనం
- కేసీఆర్ దయాగుణం వల్లే నువ్వు.. చంద్రబాబు బయట ఉన్నారు : మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

హైదరాబాద్: ప్రపంచమంతా కుల, మతాల గోడల్ని బద్దలు కొట్టి నాగరికత వైపు వెళుతుంటే..ఆంధ్రజ్యోతి పత్రికాధిపతి రాధాకృష్ణ ఇంకా కులచట్రంలోనే ఇరుక్కుని మరుగుజ్జుతనంతో వ్యవహరిస్తున్నారని మాజీ మంత్రి మిగతా 2లో

## పంచాయతీరాజ్ చట్ట సవరణకు త్వరలో ఆర్డినెన్స్

**'స్థానిక' ఎన్నికలు: బీసీ రిజర్వేషన్‌పై తెలంగాణ కేబినెట్ సంచలన నిర్ణయం**

**స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42% కోటా**

**సీఎం అధ్యక్షతన జరిగిన భేటీలో కేబినెట్ కీలక నిర్ణయాలు**

**వివరాలు వెల్లడించిన మంత్రులు పొంగులేటి, పొన్నం, వాకిటి**

త్వరలో 22,033 ఉద్యోగాలకు నోటిఫికేషన్లు..జాబ్ కేలండర్ రెడీ

అమిటీ, సెయింట్ మేరీస్ విద్యా సంస్థలకు వర్సిటీ హోదా

పెండింగ్ ప్రాజెక్టులకు సంబంధించిన భూసేకరణ సత్వరమే పూర్తి

మత్స్యశాఖ బడ్జెట్ రూ.19 కోట్ల నుంచి రూ.122 కోట్లకు పెంపు

గోశాలల ఏర్పాటు,నిర్వహణపై సీఎస్ నేతృత్వంలో కమిటీ

'ఆధార్'తో ఔట్ సోర్సింగ్,కాంట్రాక్టు ఉద్యోగుల పనితీరుపై సమీక్ష

తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌తో స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమైంది.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు తెలంగాణే కేబినెట్ ఆమోదం తెలిపింది.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ కేబినెట్ తీసుకున్న నిర్ణయంపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు

' ప్రభుత్వం చరిత్రాత్మక నిర్ణయం తీసుకున్నది. 42 శాతం బిసి రిజర్వేషన్ల తోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం విప్లవాత్మక అడుగు..

రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వే ఆధారంగా వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పించాలని రాష్ట్ర మంత్రివర్గం నిర్ణయించింది

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక దీనికి ముందు వరకు జరిగిన 18 మంత్రివర్గ సమావేశాల్లో 327 అంశాలపై చర్చించి 321 అంశాలపై నిర్ణయాలు తీసుకున్నామని మంత్రి పొంగులేటి వెల్లడించారు.

హైదరాబాద్: తెలంగాణ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. బీసీలకు 42శాతం రిజర్వేషన్‌తో స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధమైంది. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించేందుకు తెలంగాణే కేబినెట్ ఆమోదం తెలిపింది. మిగతా 2లో



42 శాతం బిసి రిజర్వేషన్ల తోనే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం విప్లవాత్మక అడుగు.. ప్రభుత్వం క్యాబినెట్ లో బిసి రిజర్వేషన్లు అమలు కోసం ఆర్డినెన్స్ తేవడానికి నిర్ణయం తీసుకోవడం స్వాగతిస్తున్నాం.

## కేటీఆర్ ముందు మీ నాయిన నుండి ప్రతిపక్ష హోదా తెచ్చుకో..




- ఆంధ్ర- తెలంగాణ సెంటిమెంట్‌ను మళ్ళీ తెర మీదకు తెచ్చేందుకు కుట్ర
- కేసీఆర్ కుటుంబం మాయలో పడకుండా కృష్ణా జలాల నుండి దక్షిణ తెలంగాణకు రావాల్సిన నీటి వాటా కోసం తెలంగాణ ప్రజలు, ప్రభుత్వం కొట్లాడాలని అన్నారు.
- అంతే కాకుండా తీసుకునే నీళ్లను ఎక్కడ దాచుకోవాలి, ఏ ప్రాజెక్టులు కట్టాలనే దానిపై చర్చించాలని సూచించారు.

కేసీఆర్ కుటుంబం మాయలో పడకుండా కృష్ణా జలాల నుండి దక్షిణ తెలంగాణకు రావాల్సిన నీటి వాటా కోసం తెలంగాణ ప్రజలు, మిగతా 2లో

## దీనివల్ల భోజనం నాణ్యతను ఎప్పటికప్పుడు తనిఖీ చేయవచ్చు

**ప్రతి దశను ఒక ప్రత్యేక మొబైల్ యాప్ ద్వారా పర్యవేక్షిస్తారు**

డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంపై మంత్రి లోకేశ్ స్పందన

12 స్కూళ్లలోని 2,200 మంది విద్యార్థులకు వేడివేడి భోజనం

వంట నుంచి పంపిణీ వరకు మొబైల్ యాప్‌తో పర్యవేక్షణ

ప్రస్తుత బడ్జెట్‌తోనే ఈ వినూత్న కార్యక్రమం అమలు

త్వరలో మరో నాలుగు స్మార్ట్ కిచెన్లు ఏర్పాటుకు సన్నాహాలు



ఆంధ్రప్రదేశ్‌లో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజన పథకంలో వినూత్న మార్పులకు శ్రీకారం చుట్టారు. డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంలో భాగంగా, టెక్నాలజీని జోడించి రాష్ట్రంలోనే మొట్టమొదటి 'స్మార్ట్ కిచెన్'ను మిగతా 2లో

## మళ్లీ అదే రీతిలో ఆంధ్రాకు నీళ్ల తరలింపు



ప్రజా భవన్‌లో నిర్వహించిన పీపీటీతో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్ అజ్ఞానం మరోసారి బయట పడిందని మాజీ మంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంత్‌రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

ంవంత్ ప్రభుత్వ అజ్ఞానాలను, అబద్ధాలను చూసి యావత్ తెలంగాణ సమాజం అసహ్యించుకుంటున్నదని ఆరోపించారు.

ప్రజా భవన్‌లో నిర్వహించిన పీపీటీతో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, మంత్రి ఉత్తమ్ అజ్ఞానం మరోసారి బయట పడిందని మాజీ మంత్రి, మిగతా 2లో

## వైఎస్సార్‌సీపీ అభిమానులను, రైతులు అరాచకం సృష్టించడానికి ప్రయత్నించారు

**'బంగారుపాళెంలో దండుపాళ్యం'**

కూటమి ప్రభుత్వంలో గిట్టుబాటు ధర లేక తీవ్ర నష్టాల్లో కూరుకుపోయిన మామిడి రైతులను వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మార్కెట్ యార్డును సందర్శించారు.

అక్కడ మామిడి రైతులను కలిసి, వారి కష్టాలు విన్నారు. రైతన్నకు అండగా నిలిచేందుకు వైఎస్ జగన్ చేపట్టిన బంగారుపాళ్యం మార్కెట్ యార్డు పర్యటన విజయవంతమైందని మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు.



తిరుపతి: కూటమి ప్రభుత్వంలో గిట్టుబాటు ధర లేక తీవ్ర నష్టాల్లో కూరుకుపోయిన మామిడి రైతులను వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్తూరు జిల్లా బంగారుపాళ్యం మార్కెట్ యార్డును సందర్శించారు. అక్కడ మామిడి రైతులను కలిసి, వారి కష్టాలు విన్నారు. మిగతా 2లో

## ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భంగా ర్యాలీ నిర్వహించిన నాతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూలై 11 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది జూలై 11 శుక్రవారం ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు ఈ కార్యక్రమానికి నాతవరం మండలం ప్రత్యేక అధికారిని జి మంగవేణి హాజరై నాతవరం గ్రామంలో ర్యాలీ నిర్వహించి ర్యాలీలో ఆమె పాల్గొని ప్రపంచ జనాభా దినోత్సవ సందర్భంగా ప్రజలకు దీని విషయమై ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శబ్దం ఎంపీహెచ్ఈఓ కెవి రమణ పీహెచ్సీఎన్ కే త్రివేణి హెల్త్ అసిస్టెంట్ పోలిపర్తి బైరాగి ఏఎన్ఎం లు ఆశా కార్యకర్తలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## నాతవరం మండలంలో పి ఎస్ సి ఎస్ ల అధ్యక్షులు నియామకం



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూలై 11 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల పిఎసిఎస్ ల నూతన అధ్యక్షులు ను ప్రభుత్వం నియమించింది నాతవరం పీ ఎస్ సి ఎస్ అధ్యక్షులుగా మాజీ ఎంపీటీసీ అప్పిరెడ్డి మహాలక్ష్మి అనే మాణిక్యం నియమితులయ్యారు శృంగవరం పిఎసిఎస్ నూతన అధ్యక్షులుగా మాజీ ఎంపీపీ సింగంపల్లి సన్యాసి దేముడు అనే బాబులు నియమితులయ్యారు పీకే గూడెం పి ఎస్ సి ఎస్ నూతన అధ్యక్షులుగా అంకమ రెడ్డి సన్యాసయ్య అనే నాని బాబు నియమితులయ్యారు వీరికి మండలంలో గల ప్రజలు నాయకులు రైతులు శుభాకాంక్షలు తెలియజేశారు

## చొప్పెల్ల కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గా నాగిరెడ్డి వెంకటేశ్వరరావు(బాస్).



**ఆలమూరు, జూలై 11 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని చొప్పెల్ల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పిఏసిఎస్)కు త్రీమేన్ కమిటీ ని ప్రభుత్వం నియమించినది.అందులో భాగంగా త్రిమేన్ కమిటీ చైర్మన్ గా చెముడులంక జనసేన పార్టీ నాయకులు నాగిరెడ్డి వెంకటేశ్వరరావు(బాస్),త్రీమేన్ కమిటీ సభ్యులు గా చొప్పెల్ల గ్రామానికి చెందిన బిజెపి నాయకుడు నాగిరెడ్డి స్వామి,మడికి శివారు మల్లవాని తోటకు చెందిన టిడిపి నాయకుడు పంపన సురేష్ లను నియమిస్తు ఉత్తర్వులు వెలువడ్డాయి.వీరికి పలువురు అభినందనలు తెలిపారు.

## ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం నియామకం



**ఆలమూరు, జూలై 11 (అఖండ భూమి న్యూస్):** ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గాన్ని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. నూతన పాలకవర్గం గౌరవాధ్యక్షులుగా కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యవహరించనున్నారు. ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ జనసేన పార్టీకి కేటాయించడంతో మడికి గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకురాలు కొత్తపల్లి వెంకటలక్ష్మి ని చైర్ పర్సన్ గాను ఆలమూరు టిడిపి నాయకుడు కేతా రాంబాబు ఉపాధ్యక్షులుగాను నియమించారు. కమిటీ సభ్యులుగా ఆకుల రామాంజనేయులు, చింతలపూడి శ్రీనివాస్ కుమార్, దూలం మంగా లక్ష్మి, గాదె మంగ, కాలా సత్యవేణి, కొమ్ము దేవి, నామాల సూర్యనారాయణ మూర్తి, రాయుడు నాగరామదుర్గ, టేకుమూడి సీతారామలక్ష్మి, తోరాటి సత్య కిషోర్, వెత్సా సుబ్బారావు, గుత్తుల నాగేశ్వరరావు, దండ శ్రీదేవి లను నియమించారు. అలాగే సభ్యులుగా మోదుకూరు పిఎసిఎస్ అధ్యక్షుడు, ఆలమూరు అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్, ఆలమూరు సర్పంచ్, జిల్లా అగ్రి ట్రేడ్ మార్కెటింగ్ ఆఫీసర్ లను నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేశారు. ఆలమూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గం నియమాకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## చెముడులంక ఎస్సీ కాలనీలో పొంగిపొర్లుతున్న డ్రైనేజి,అవస్థలు పడుతున్న కాలనీ వాసులు.



**ఆలమూరు, జూలై 11 (అఖండ భూమి న్యూస్):** ఆలమూరు మండల పరిధిలోని చెముడులంక గ్రామంలోని ఎస్సీ కాలనీ లో డ్రైనేజీ మురికిగా మారి ప్రజలు నివసించే రోడ్డు మీద కాలువ వలె ప్రవహిస్తుందని, దీనిపై చర్యలు తీసుకోవాలని పంచాయతీ సెక్రటరీ కి శుక్రవారం వినతిపత్రం ఇచ్చిన బహుజన్ సమాజ్ పార్టీ కొత్తపేట నియోజకవర్గ ఇన్చార్జ్ గుర్రపు కొత్తియ్య.ఎస్సీ కాలనీ లో మెయిన్ డ్రైనేజి పొంగి బయటకు వచ్చి ప్రజలు నివసించే రోడ్డు మీద కాలువ వలె ప్రవహిస్తూ నడిచే మార్గం లేకుండా,దోమలు చేరి పిల్లలు, పెద్దలు, వృద్ధులు డెంగ్యూ, మలేరియా వంటి విష పూరితమైన జ్వరాలకు గురై హాస్పిటల్ పాలవుతూ చాలా ఇబ్బందులు పడుతున్నారని,ఇది ఇలాగే కంటిన్యూ అయితే ప్రజల ప్రాణాలు కోల్పోయే ప్రమాదం కూడా ఉంటాదని,అలాగే ఇక్కడ డ్రైనేజీ నుండి నీరు వెళ్లే మార్గం లేదని, డ్రైనేజీ నీరు వెళ్లే మార్గం చూపి లేదా డ్రైనేజీ నీరు నిల్వ కోసం భూమి కొనుగోలు చేసి డ్రైనేజీ నీరు పైకి రాకుండా అరికట్టి ప్రజల ప్రాణాలను కాపాడవల్సిందిగా కోరుచున్నామని కొత్తియ్య పంచాయతీ సెక్రటరీ కి ఇచ్చిన పిర్యాదులో పేర్కొన్నారు.

## అమ్మలు అవుతున్న పథకాలపై లిఆరా తీసిన *MLA కురుగొండ్ల





**వెంకటగిరి జూలై 11 (అఖండ భూమి న్యూస్):** వెంకటగిరి నియోజకవర్గం నందు సుపరిపాలనలో తొలి అడుగు...ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం లో భాగంగా వెంకటగిరి పట్టణములోని 14వ వార్డ్, బొగ్గులమిట్ట నందు పాల్గొన్న శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ గారు కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది కాలంలో అమలు చేసిన పథకాలను ఇంటింటికీ వెళ్లి ప్రజలకు వివరించిన కురుగొండ్ల రామకృష్ణ ఎన్టీఆర్ భరోసా పింఛన్, మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం పథకాల అమలుపై ప్రజలను ఆరా తీసిన కురుగొండ్ల ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ, ఆగస్టు 15వ తేదీ నుంచి మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకం ప్రారంభిస్తున్నట్లు వెల్లడి సూపర్ సిక్స్ పథకాల హామీని నెరవేర్చడంతో పాటు రాష్ట్రంలోని ప్రతి కుటుంబంలో సంతోషం వెల్లివిరియడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందన్న కురుగొండ్ల సీఎం నారా చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ బాబు సారధ్యంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో ఏపీ కొత్త చరిత్ర సృష్టిస్తోందన్న కురుగొండ్ల రామకృష్ణ ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు, తిరుపతి పార్లమెంట్ కమిటీ సభ్యులు, క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు, రాష్ట్ర, నియోజకవర్గం అనుబంద కమిటీ సభ్యులు, నియోజకవర్గం, పట్టణ మహిళ కమిటీ సభ్యులు,పట్టణ కమిటీ సభ్యులు, యువత, టిన్యస్ యష్ కమిటీ సభ్యులు, స్థానిక వార్డ్ నాయకులు, కార్యకర్తలు, బూత్, కుటుంబ సాధికార సారద సభ్యులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక బాధ్యతతోనే నిరాహారదీక్షకు దిగుతున్నా

## ప్రజల మద్దతుతోనే దీక్షకు సిద్ధపడుతున్నా....

## అధికారుల మెతక వైఖరితోనే టిప్పర్ల అక్రమ రవాణా

## టిప్పర్ల అధిక లోడులతో రవాణాకు ఎంవిఐ కారణం

## సామాజిక కార్యకర్త మేకల కృష్ణ



**శంఖవరం జూలై 11 (అఖండ భూమి న్యూస్):** ప్రజల కష్ట సుఖాల్లో తాను, తన కుటుంబం గడిచిన 30ఏళ్ళుగా సామాజిక సేవల్లో ప్రజలకు అండగా నిలుస్తూ వస్తున్నామని, టిప్పర్లు అధిక లోడుతో గ్రామీణ ప్రాంత రోడ్లను చీల్చుకుంటూ ప్రజల ప్రయాణాలకు, ఆరోగ్యాలను పాడుచేస్తుండడంతో నేను సామాజిక బాధ్యతతో వాటిని అడ్డుకునేందుకు నిరాహారదీక్షకు దిగుచున్నానని సామాజిక కార్యకర్త మేకల కృష్ణ పేర్కొన్నారు. మండల కేంద్రం శంఖవరంలోని కృష్ణ స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో కృష్ణ మాట్లాడుతూ గత పాలకుల కాలంలో టిప్పర్లు అధిక సంఖ్యలో అధిక లోడుతో వెళ్ళుచున్న తరుణంలో ప్రజలు ఆగ్రహాశాలకు గురై, వాటిని అడ్డుకుంటే ప్రజలపై అక్రమ కేసులు బనాయించి, భయభ్రాంతులకు గురిచేసారన్నారు. నేడు వాటి కంటే అధికంగా వందలాది టిప్పర్లు నిరంతరాయంగా తిరుగుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుచున్నాయన్నారు. పైడిపాల, రౌతులపూడి నుండి శంఖవరం మీదుగా కత్తిపూడి గ్రామాల ఆర్ అండ్ బి రహదారి గల ప్రాంతమంతా గ్రామీణ నేపథ్యం కలిగినదని, ఈ ప్రాంతంలో కొండలు ప్రకృతి ప్రసాదాలేనని, అటువంటి వాటిని చిద్రం చేస్తూ, గ్రామీణ ప్రాంతాలను దుమ్ము, ధూళి మయం చేస్తూ, ప్రజా జీవనాన్ని అస్తవ్యస్తం చేస్తున్న టిప్పర్లపై ప్రజాగ్రహం పెల్లుబుకుతుందన్నారు. గ్రామాల మీదుగా సుమారు 50 నుండి 60 టన్నులతో పరిమితికి మించి రవాణా సాగిస్తున్న టిప్పర్లకు ఎటువంటి అనుమతులు లేకుండా ఈ రహదారిపై తిరుగుచున్నాయన్నారు. టిప్పర్ల రవాణాను అడ్డుకోవాలంటే కత్తిపూడి రవాణాశాఖ అధికారికి పూర్తి బాధ్యత ఉందని, అయినప్పటికీ ఆయన మెతక వైఖరి ఎందుకు అవలంభిస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ప్రభుత్వ శాఖల్లో వీటికి బాధ్యులైన పలువురు అధికారులు రవాణాశాఖ అధికారికి టిప్పర్లను అడ్డుకోవాలని సూచిస్తూ పలు శాఖల అధికారులు లేఖలను పంపగా, వాటిని తనకు పంపించారన్నారు. అయినప్పటికీ రవాణా శాఖ అధికారి నామమాత్రపు కేసులను అడపా దడపా రాస్తూ మెతక వైఖరి అవలంబించడం వల్లనే టిప్పర్ల అక్రమ రవాణా యదేచ్ఛగా కొనసాగడంతో, రవాణా శాఖ అధికారినే బాధ్యత వహించాలని అన్నారు. వీటికి ప్రభుత్వ యంత్రాంగమైన అధికారులు, ప్రజా ప్రతినిధులు ఎందుకు కొమ్ము కాస్తున్నారని, ప్రజల ఆరోగ్యం, పాఠశాలలకు వెళ్ళే విద్యార్థులు, చిన్న వాహనాల ద్వారా ఈ రహదారిలో ప్రయాణించే వారి శ్రేయస్సు వీరికి అక్కరలేదా... అని సామాజిక కార్యకర్త కృష్ణ ప్రశ్నిస్తున్నారు. ఎదురుగా వచ్చే టిప్పర్లను చూస్తేనే భయపడేలా ఉండడంతో విద్యార్థులు, పిల్లలు రోడ్డు పక్కనే నిలిచిపోవాల్సి వస్తుందని, అంత భయంకరంగానూ, రేయింబవళు ఒకదాని తర్వాత ఒకటిగా ఆర్ అండ్ బి రహదారిపై తిరిగే చిన్న రైలు బండిలా వరుసగా ఐదు నుండి పది టిప్పర్ల వరకు వస్తున్నాయన్నారు. ప్రజలు, విద్యార్థులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని గతేడాదిగా వీటిపై మండల, డివిజన్, జిల్లా స్థాయి అధికారుల వరకు పిర్యాదులు, విన్నపాలు చేస్తూనే ఉన్నానని, అయినప్పటికీ అధికారుల్లో ఎటువంటి చలనం లేకపోవడంతోనే తాను ఈ నెల 21 నుండి రిలే నిరాహార దీక్షకు దిగుచున్నానని, అప్పటికీ స్పందన లేకపోతే ఈ నెల 25 నుండి అమరణ దీక్షకు కూడా వెనుకాడేది లేదని, దీనిపై ఇప్పటికే అధికారులకు తెలియపరిచినట్లు కృష్ణ వివరించారు. తన దీక్షకు ఇప్పటికే ప్రజల నుండి ప్రత్యక్షంగా, పరోక్షంగా మద్దతు లభిస్తుందన్నారు.

## ఆవాజ్ రాష్ట్ర మహాసభలకు పెద్ద ఎత్తున తరలి రావాలి



ఆవాజ్ జిల్లా నాయకుల పిలుపు...




**భువనగిరి జూలై 11 (అఖండ భూమి న్యూస్):** జులై 13, 14న గద్వాల పట్టణ కేంద్రంలో నిర్వహించే ఆవాజ్ రాష్ట్ర మహాసభల%ఎబ% ఎంపిక చేసిన ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జిల్లా నాయకులు షేక్ మీర్ యూసుఫ్ అలీ, ఎండి సలీం లు పిలుపునిచ్చారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవనంలో మహాసభల కరపత్రాలను వారు నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో మైనార్టీలు పేదరికం, నిరక్షరాస్యత, నిరుద్యోగం, వెనకబాడుతనం లాంటి అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నారని చెప్పారు. లౌకిక, ప్రజాస్వామ్య, పరిరక్షణ, రాజ్యాంగ హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా మైనార్టీల విశాల రాజపాదికన పని చేస్తున్న ఏకైక సంఘం ఆవాజ్ మాత్రమేనని అన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాలలో మైనార్టీల నివాసాలను బుల్డోజర్లతో కూచివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విద్వేష, విష బీజాలను ప్రజల మదిలో నాటుతూ, రాజ్యాంగపై దాడి చేస్తూ, రాజ్యాంగ మౌలిక సూత్రాలను మార్చాలని కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తున్నదని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ మత ప్రాతిపదికన చేస్తున్న కుట్రలో భాగంగా మైనార్టీల వాస్తవ జీవితాలను, వారు ఎదుర్కొంటున్న పరిస్థితులను తెలంగాణ ప్రజలకు వివరించి, మతోన్మాద శక్తులు సృచించిన అపోహాలు, అపార్థాలను దూరం చేసి, మైనార్టీలపై జరుగుతున్న అసత్య, విద్వేష ప్రచారాలను ఎండగట్టేందుకు ఈ మహాసభలు దోహదపడతాయని చెప్పారు. బిజెపి ప్రభుత్వ అసత్యపు ప్రచారాలను ప్రజలకు వివరించి, ప్రజలలో చైతన్యం కలిగించి, లౌకిక వాదాన్ని, మతసామరస్య విధానాలను ముందుకు తీసుకువెళ్లి దేశ ప్రజల మధ్య సోదర భవాని పెంపొందించవలసిన బాధ్యతను ఆవాజ్ గుర్తించిందని చెప్పారు. తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభలలో రాష్ట్ర రాజకీయాలపై కులంకుషంగా చర్చించి భవిష్యత్తు కార్యక్రమాలను నిర్ణయించుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆవాస్ జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్కే లతీఫ్, షేక్ ముక్తార్ హుస్సేన్, ఎండి ఇక్బాల్, ఎండి సైఫ్, సాజిద్, నిహాల్, రియాజ్, తదితరులు పాల్గొన్నారు....

## పోలీస్ డ్యూటీ మీట్‌లో జిల్లాకు 11 పథకాలు

### వృత్తి నైపుణ్యకి పోలీస్ డ్యూటీ మీట్ ఆవశ్యకం

### పథకాలు సాధించిన సిబ్బందిని అభినందించిన ఎస్పి రాజేష్ చంద్ర



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 11 (అఖండ భూమి న్యూస్):** కరీంనగర్ లో ఈ నెల 7, 8 వ తేదీలలో నిర్వహించిన 2 వ జోనల్ స్థాయి పోలీస్ డ్యూటీ మీట్ లో జిల్లా తరుపున పాల్గొని 11 పతకాలు సాధించిన పోలీస్ అధికారులను, సిబ్బందిని జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర అభినందించారు. 2 వ జోనల్ పోలీస్ డ్యూటీ మీట్ %-% 2025 లో పతకాలు సాధించిన జిల్లా అధికారులు, సిబ్బంది వివరాలు ఇలా ఉన్నాయి. బి. ఆంజనేయులు గాంధారి మొత్తం 5 పతకాలు (3 బంగారు, 2 వెండి ) విచారణలో శాస్త్రీయ వినియోగం మూడు బంగారు పతకాలు, (1.లిఫ్టింగ్, ప్యాకింగ్ %-% ఫింగర్ ప్రింట్స్ ఫార్వర్డ్ 2.నేర స్థల ఫోటోగ్రఫీ) ఈ విభాగంలో ఓవర్ ఆల్ ఛాంపిన్‌షిప్, వెండి పతకాలు- 2 విచారణలో శాస్త్రీయ వినియోగం (ఫింగర్ ప్రింట్ మరియు ఫోరెన్సిక్ సైన్స్), కె. విజయ్ మద్నూర్ %-%2 వెండి పతకాలు 1. ఫోరెన్సిక్, ఫోటోగ్రఫీ 2. ఫింగర్ ప్రింట్ సైన్స్, ఎస్.లక్ష్మీనారాయణ్ బిచ్కుంద- కాంస్య పతకం 1. దర్యాప్తు (రాత పరీక్ష), పోలీస్ పోర్ట్రెట్, ఎ. చిరంజీవి రాజంపేట- కాంస్య పతకం 1 కంప్యూటర్ అవగాహన, పి. రామచంద్రం ఏఆర్- వెండి పతకం 1 విధ్వంసకాల విచ్చిన్నం కై తనిఖీ, పి. యెల్లారెడ్డి ఏఆర్ - వెండి పతకం- 1 విధ్వంసకాల విచ్చిన్నంకై తనిఖీ విభాగాల్లో పథకాలు సాధించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, జిల్లా పోలీస్ అధికారులు, సిబ్బంది తమ వృత్తి నైపుణ్యాన్ని ఎప్పటికప్పుడు మెరుగుపరచుకొని మారుతున్న కాలానికి అనుగుణంగా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని జోడిస్తూ ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని వృత్తి నైపుణ్య%శీ% ఉన్న వారిని గుర్తించడానికి పోలీస్ డ్యూటీ మీట్ ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. కరీంనగర్‌లో జరిగిన 2వ జోనల్ పోలీస్ డ్యూటీ మీట్‌లో జిల్లా తరుపున పాల్గొని 11 పతకాలు సాధించడం పట్ల జిల్లా పోలీస్ వృత్తి పట్ల నైపుణ్యాన్ని తెలియజేస్తుంది అని అన్నారు. జోనల్ స్థాయిలో పతకాలు సాధించిన వారికి రాష్ట్ర స్థాయిలో, తర్వాత జాతీయ స్థాయిలో పోలీస్ డ్యూటీ మీట్ ఉంటుందని అందులో కూడా మంచి ప్రతిభ కనబరిచి జిల్లా కు మెడల్స్ అందించాలని జిల్లా ఎస్పీ వారిని అభినందిచడం జరిగింది. ఈ కార్యక్రమంలో సాయుధ దళ ఇన్స్పెక్టర్ సంతోష్ కుమార్, నవీన్ కుమార్, పతకాలు సాధించిన అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## కోర్టు కోసం కసరత్ చేస్తున్న న్యాయవాదులు



**బాల్కొండ నియోజకవర్గం జూలై 11 (అఖండ భూమి న్యూస్):** భీంగల్ లో త్వరగా కోర్టు ప్రారంభించాలని జిల్లా న్యాయమూర్తి గారిని కలిసిన భీంగల్ న్యాయవాదులు తెలంగాణ ప్రభుత్వం 15 రోజుల క్రితం విడుదల చేసిన జీవో నెంబర్ ఎమ్మెస్ 43 లో భీంగల్ కు నూతన జూనియర్ సివిల్ జడ్జి కం జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ ఆఫ్ ఫస్ట్ క్లాస్ కోర్టు మంజూరు అయిన విషయం తెలిసిందే. ఆరు పోలీస్ స్టేషన్లకు సెంటర్ గా ఉన్న భీంగల్ లో నూతన కోర్టు మంజూరు కావడంతో భీంగల్ పరిసర ప్రాంత వాసులకు అన్ని విధాలుగా సౌకర్యంగా ఉంటుంది. భీంగల్ చుట్టుపక్కల గ్రామాల నుండి, పోలీస్ స్టేషన్ల నుండి సుమారు రెండున్నర వేల కేసులు పెండింగ్ లో ఉన్నాయని, భీంగల్ లో నూతన కోర్టు ఏర్పాటు అయితే భీంగల్ ప్రాంతవాసుల సమయం రవాణా భారం తగ్గుతుంది. భీంగల్ లో త్వరగా నూతన కోర్టు ప్రారంభం అయ్యేందుకు సహాయ సహకారం అందించాలని హానరబుల్ నిజామాబాద్ జిల్లా జడ్జి జీ.వి భరత లక్ష్మి మేడం గారిని కోరడం జరిగింది. భీంగల్ ప్రజలందరూ వేయికళ్లతో ఎదురుచూస్తున్నారు రాష్ట్ర ప్రభుత్వం మరియు పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ గారు త్వరలో భీంగల్ పట్టణంలో కోర్టు ప్రారంభం అయ్యేలాగా ఖుషి చేయాలని ప్రాంతవాసులందరూ ఎదురుచూస్తున్నారు జిల్లా న్యాయమూర్తి గారిని భీంగల్ న్యాయవాదులు గజ్జెల చైతన్య (బార్ అసోసియేషన్ ట్రెజరర్), సూర సురేష్ (లైబ్రేరియన్), మాడవేడి శ్రీనివాస్, సుంకపాక ప్రకాష్, కుందరం శ్రావణ్, చిలివేరి సంజీవ్,మల్కొల్ల భూమన్న లు జిల్లా జడ్జి మేడం గారిని కలిశారు. త్వరగా కోర్టు పనులు అయ్యేలాగా కృషి చేయాలని కోరడం జరిగిందని తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మేరా యువభారత్




**యాదగిరిగుట్ట జూలై 11 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మేర భారత్ తెలంగాణ (భారత ప్రభుత్వం, యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖ) ఫ్రెండ్స్ యూత్ సొసైటీ సమక్షంలో జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో శుక్రవారం నాడు విద్యార్థిని విద్యార్థులకు ప్రపంచ జనాభా దినోత్సవంపై అవగాహన కల్పించారు. అనంతరం వ్యాసరచన పోటీలను నిర్వహించారు. వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థి విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ మంజుల, యాదాద్రి భువనగిరి జిల్లా మేరా యువభారత్ వాలంటరీ అంబేద్కర్, గ్లోబల్ యూత్ అధ్యక్షులు బుగ్గ శ్రీకాంత్, యువజన సంఘం సభ్యులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి రాంబాబు, కళాశాల అధ్యాపక బృందం, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు....

# విద్యారంగంలో పెరిక కులస్తులు ముందుండాలి

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 11 (అఖండ భూమి న్యూస్):** విద్యారంగంలో పెరిక కులస్తులు ముందుండాలని జిల్లా పెరిక సంఘం అధ్యక్షుడు కుంచాల శేఖర్. దోమకొండ సదరు సంఘం అధ్యక్షుడు మర్రి శేఖర్ . ప్రధాన కార్యదర్శి బోడ కుంటి తిరుపతి లు అన్నారు. దోమకొండ పెరిక సంఘం ఆధ్వర్యంలో ఈ ఏడాది పదవ తరగతి. ఇంటర్మీడియట్. ఎంబిబిఎస్. డిగ్రీ లలో ఉన్నత మార్కులు తెచ్చుకున్న విద్యార్థిని విద్యార్థుల కు పెరిక సంఘం ఆధ్వర్యంలో సంఘ సభ్యులు శాలువాలు కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారికి ప్రోత్సాహ బహుమతులు సైతం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పెరిక కులస్తులు విద్యారంగంలో ముందుండాలని అందుకు అవసరమైన సహాయ సహకారాలు తల్లిదండ్రులు అందించాలని. రాబోయే రోజుల్లో పెరిక కులస్తుల విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన కోచింగ్లను సైతం ఇచ్చేందుకు సంఘం ముందుండాలని వారు విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం విద్యా వ్యవస్థను ఎంచుకొని ప్రతి విద్యార్థి ముందుండాలన్నారు. రానున్న కాలం సైతం విద్యారంగానికి అధిక ప్రాధాన్యత ఉంటుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని పిల్లలతో పాటు. వారి తల్లిదండ్రులు సైతం అందుకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఏదైనా అవసరమైతే కుల సంఘ సభ్యులకు సంఘంలో ఉన్న ఉపాధ్యాయ వృత్తి లో కొనసాగుతున్న వారిని సంప్రదించవచ్చని వారు సూచించారు. వీటితోపాటు సంఘ సభ్యులు రాజకీయాల్లో సైతం తమ సత్తా చాటాలని సూచించారు. విద్యతోపాటు ఉపాధి అవకాశాలపై సైతం దృష్టిసాదించాలని వారు సూచించారు. ఉన్నత మార్కులు తెచ్చుకున్న 11 మందికి శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాండీ అధ్యక్షులు అంకత్ నరసింహులు కుంచాల సత్యం ఆశంశెట్టి పోచయ్య.. అల్లే రవి. శంకర్. నల్లపు శ్రీనివాస్. కానీ ఏంటి నాగరాజ్. పిన్నం రామచంద్రం. అబ్బయ్య. బురి రవి. బురిలింగం. గోపాల్. పూజారి రాజు. జనార్ధన్. బోడ కుంటి రవి. గోల్డ్ ప్రభాకర్. రాజు. మర్రి సిద్ధ రాములు. కానుగంటి శంకర్. బాబు. దేవరగట్టు రాజు. కానుగంటి రాజు. బుర్రి రాజేందర్. తో పాటు కుల సంఘ సభ్యులు పాల్గొన్నారు.





# యువత జనాభావృద్ధి , పర్యావసానలపై దృష్టి సారించాలి







తెలంగాణ యూనివర్సిటీ ప్రిన్సిపాల్ డా.సుధాకర్ గౌడ్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 11 (అఖండ భూమి న్యూస్):** నేటి యువత జనాభా పెరుగుదల వల్ల ఏర్పడుతున్న పరిణామాలపై దృష్టి సారించాలని, సరైన కుటుంబాన్ని ఏర్పరచుకోవాలని సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డా.సుధాకర్ గౌడ్ పిలుపునిచ్చారు. ప్రపంచ జనాభా దినోత్సవం సందర్భంగా సౌత్ క్యాంపస్ లో మేరా భారత్ ,సోషల్ వర్క్ విభాగం ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా సౌత్ క్యాంపస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుధాకర్ గౌడ్, ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ. 1987 జులై 11వ తేదీ నుంచి ప్రపంచ జనాభా ఐదు బిలియన్లు అయిన సందర్భంగా ఈ ప్రపంచ జనాభా దినోత్సవం యుఎన్ఓ పిలుపుమేరకు జరుపుతున్నారని అన్నారు. నేడు ప్రపంచ జనాభా 8.3 బిలియన్లకు చేరిందన్నారు. అందువల్ల జనాభా పెరుగుదల వల్ల ఒకవైపు నష్టం, మరొకవైపు మానవ వనరుల అభివృద్ధి జరుగుతుందని అన్నారు. ఈ సంవత్సరం ప్రపంచ జనాభా దినోత్సవం థీమ్ " యువత న్యాయమైన,ఆశాజనకమైన ప్రపంచంలో వారు కోరుకున్న కుటుంబాన్ని సృష్టించుకునే అధికారాన్ని కల్పించటం" అన్నారు. ఈ థీమ్ ప్రకారం యువత సరైన సమయంలో ఒక కుటుంబాన్ని సృష్టించుకోవాలని అన్నారు. భారత దేశంలో యువత ఎక్కువ ఉన్నారు కాబట్టి నైపుణ్యాలను పెంచుకొని ఉద్యోగాలను పొందాలని పిలుపునిచ్చారు. జనాభా పెరుగుదలను అరికట్టడం కూడా మన బాధ్యతగా ఉండాలని అన్నారు. ప్రపంచ జనాభా దినోత్సవం ప్రాముఖ్యతను విద్యార్థులు ప్రచారం చెయ్యాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డా.రాజేశ్వరి, సోషల్ వర్క్ విభాగం అధ్యక్షుడు డా.అంజయ్య బందెల, ఫిజిక్స్ విభాగం అధ్యక్షుడు డా.మోహన్ బాబు,డా.సబిత,డా.హరిత బాయ్స్ హాస్టల్ వార్డెన్ డా. యాలాద్రి, %ఖజూతీశీ% డా.సరిత పిట్ల,డా.నర్సయ్య, డా.రమాదేవి,దిలీప్, డా.వెంకట్ రెడ్డి,డా.సంతోష్ గౌడ్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం: విలీనం నుంచి విభజన వరకు

**రంగారెడ్డి జూలై 11 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాద్ వ 2 జూన్ 2018 మార్పులోకి వచ్చింది , 2 జూన్ 2022 జూన్ 2 తెలంగాణ రాష్ట్రం అవతరించిన రోజు. 40 ఏళ్ల సుదీర్ఘ పోరాటం అనంతరం 2014లో తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరింది,ఆంధ్రతో హైదరాబాద్ ప్రాంతం విలీనం అయినప్పటి నుంచి ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు వరకు జరిగిన సుదీర్ఘ పోరాటాల్లో కొన్ని ముఖ్య ఘట్టాలను ఒకసారి గుర్తు చేసుకుందాం. 1948: నిజాం పాలనలో ఉన్న హైదరాబాద్ రాష్ట్రం (ప్రస్తుత తెలంగాణ) పోలీస్ చర్యతో భారత్‌లో విలీనం అయింది. అప్పటి నుంచి 8 ఏళ్ల పాటు హైదరాబాద్ ప్రత్యేక రాష్ట్రంగా కొనసాగింది.

**ఉమ్మడి ఆంధ్రప్రదేశ్**

1956: ఆంధ్ర, తెలంగాణ ప్రాంతాలను కలిపి ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పాటు చేసే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఇరు ప్రాంతాల నేతలతో చర్చలు జరిపింది. పెద్దమనుషుల ఒప్పందం (జెంటిల్ మెన్ అగ్రిమెంట్)తో హైదరాబాద్ రాష్ట్రానికి కొన్ని ప్రత్యేక రక్షణలు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసింది.

**1969 తెలంగాణ ఉద్యమం**

1969: పెద్ద మనుషుల ఒప్పందంలోని రక్షణలు అమలు కావడం లేదని భావించిన తెలంగాణ ప్రజలు తొలిసారిగా ఉద్యమించారు. పోలీసుల కాల్పుల్లో 300 మంది చనిపోయారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటే లక్ష్యంగా మర్రి చెన్నారెడ్డి తెలంగాణ ప్రజాసమితి పార్టీని స్థాపించారు.

**ఇందిరా గాంధీ, మర్రి చెన్నారెడ్డి**

1973: ఇరు ప్రాంతాల మధ్య సయోధ్య కుదిర్చేందుకు నాటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధీ ఆరు సూత్రాల పథకాన్ని (సిక్స్ పాయింట్ ఫార్ములా) ప్రతిపాదించారు. దీనికి ఆంధ్రా, తెలంగాణ నేతలు అంగీకరించారు. దీంతో తెలంగాణ, ఆంధ్రప్రాంతాల్లో ప్రత్యేక రాష్ట్రం కోసం చేసిన ఉద్యమాలు ఆగిపోయాయి.

2001: తెలుగు దేశం పార్టీ నుంచి బయటకు వచ్చిన ఆ పార్టీ శాసన సభ్యుడు కె.చంద్రశేఖర్ రావు.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు లక్ష్యంగా తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీని ఏర్పాటు చేశారు.తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ తదితర మేధావులు కేసీఆర్‌కు మద్దతుగా నిలిచారు.

2009: ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం కేసీఆర్ ఆమరణ నిరాహార దీక్షకు దిగారు. ఆయన దీక్షకు తెలంగాణ వాదులు, విద్యార్థులు, ప్రజాసంఘాలు మద్దతు తెలిపాయి.తెలంగాణలో ఉద్యమం ఊపందుకుంది. ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థి శ్రీకాంత చారి ఆత్మబలిదానం చేసుకున్నారు.

కేసీఆర్ దీక్షతో తెలంగాణలో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. తెలంగాణ ఏర్పాటు దిశగా చర్యలు తీసుకుంటామని డిసెంబర్ 9 న కేంద్రం ప్రకటించింది.





**జస్టిస్ శ్రీకృష్ణ....**

2010: తెలంగాణ ఏర్పాటుపై ఆంధ్ర ప్రాంతం నుంచి వ్యతిరేకత రావడంతో తెలంగాణ ఏర్పాటు సాధ్యాసాధ్యాలను పరిశీలించేందుకు కేంద్ర ప్రభుత్వం జస్టిస్ శ్రీకృష్ణ కమిటీని ఏర్పాటు చేసింది. ఈ కమిటీ రెండు ప్రాంతాలను సందర్శించి తన నివేదికలో ఆరు రకాల ప్రతిపాదనలు చేసింది.

**మిలియన్ మార్చ్.సోర్స్,**

శ్రీకృష్ణ కమిటీ రిపోర్టు ఇరుప్రాంతాలను సంతృప్తి పరచలేకపోయింది. ప్రొఫెసర్ కోదండరాం నేతృత్వంలో తెలంగాణ రాజకీయ ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) ఏర్పడింది. వివిధ పార్టీలు, ప్రజాసంఘాలు కలసి మిలియన్ మార్చ్, సాగర హారం, చలో అసెంబ్లీ, సకల జనుల సమ్మె తదితర రూపాల్లో నిరసనలు తెలుపుతూ ఉద్యమాలు చేశారు.

**కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ**

ఫొటో సోర్స్, www.inc.in



2013: హైదరాబాద్ రాజధానిగా పది జిల్లాలతో కూడిన తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆమోదం తెలిపింది.

సీడబ్ల్యూసీ నిర్ణయానికనుగుణంగా తెలంగాణ బిల్లుకు కేంద్ర మంత్రివర్గం ఆమోదముద్ర వేసింది.

**తెలంగాణ సమాచార శాఖ..**

2014 అసెంబ్లీలో తెలంగాణ బిల్లుపై చర్చ జరిగింది. బిల్లును వ్యతిరేకిస్తూ అప్పటి ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ప్రవేశపెట్టిన తీర్మానానికి శాసనసభ ఆమోదం తెలిపింది. కానీ, వివిధ పార్టీల మద్దతుతో రాజ్యసభ, లోక్‌సభల్లో తెలంగాణ బిల్లు ఆమోదం పొందింది. జూన్ 2న ప్రత్యేక రాష్ట్రంగా తెలంగాణ ఆవిర్భవించింది.

# నీ అసెంబ్లీ నియోజకవర్గాల్లో పూర్తిస్థాయి కమిటీలు ఏర్పాటు చేస్తాం

బహుజన సమాజ్వాది రాష్ట్ర పార్టీ ఉపాధ్యక్షుడు రామకృష్ణ




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 11 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలలో బీఎస్పీ పార్టీ పూర్తిస్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తున్నట్లు బహుజన సమాజ్వాది రాష్ట్ర ఉపాధ్యక్షుడు రామకృష్ణ శుక్రవారం బహుజన్ సమాజ్ పార్టీ కామారెడ్డి జిల్లా కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమీక్ష సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరు జరిగింది. రాష్ట్ర ఈసీ మెంబర్ అడ్వకేట్ నీరడీ ఈశ్వర్ ఈ సందర్భంగా మాట్లాడుతూ. బహెంజీ మాయావతి ఆదేశాల మేరకు జిల్లా కమిటీ పూర్తి స్థాయిలో అన్ని అసెంబ్లీలు పూర్తిస్థాయిలో కమిటీలు వేయాలని అన్నారు. ప్రతి నాయకుడు ఒక నెలలో 15 నుంచి 20 రోజులు ప్రజల సమస్యలను పరిష్కారం చేయడం కోసం పనిచేయాలని చెప్పడం జరిగింది, రాబోయే ప్రాంతీయ , స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసి గెలిచే విధంగా సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. బీసీ ఎస్సీ,ఎస్టీ మత మైనార్టీ అగ్రవర్ణాలాలో పేదలకు అందరికీ సమానమైన న్యాయం , రాజకీయరంగంలో జనాభా దామాషా ప్రకారం ఎమ్మెల్యేలు, ఎంపీలు సీట్లను అన్ని కులాలకు సమానంగా ఇవ్వగలిగే ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ తో మాత్రమే సాధ్యమవుతుంది అన్నారు. భారత రాజ్యాంగమే మేనిఫెస్టో కలిగిన ఏకైక పార్టీ బహుజన సమాజ్ పార్టీ, భారత రాజ్యాంగాన్ని పూర్తిగా అమలు చేయగలిగే పార్టీ బహుజన సమాజ్ పార్టీ, అదేవిధంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీరామకృష్ణ గారు కామారెడ్డి జిల్లా ఇన్చార్జిగా కొక్కొండ రాజేందర్ గారిని నియమించడం జరిగింది. అదేవిధంగా కామారెడ్డి అసెంబ్లీ ఇంచార్జ్ ఈసిరికాయల సాయిలు మరియు లింగం గారిని నియమించడం జరిగింది. అదేవిధంగా కామారెడ్డి అసెంబ్లీ అధ్యక్షులు నత్తి జీవన్ మరియు ఉపాధ్యక్షులు దుబ్బక నవీన్ గారిని నియమించడం జరిగింది. ఈ సమావేశం జిల్లా అధ్యక్షులు మాలోత్ హరిలాల్ నాయక్, ఆధ్వర్యంలో జరిగింది, ఈ సమావేశంలో జుక్కల్ అసెంబ్లీ అధ్యక్షులు ఈభత్వార్ రోహిదాస్, ఎల్లారెడ్డి అసెంబ్లీ అధ్యక్షులు మర్లు సాయిబాబు అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి బజార్ ప్రభాకర్ దాస్, కామారెడ్డి అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి గుండెల్ని ప్రవీణ్, బాన్సువాడ అసెంబ్లీ కార్యదర్శి విద్యాసాగర్, రుద్రూర్ మండల అధ్యక్షులు గౌతం కాంప్లె తదితరులు పాల్గొన్నారు.

# వనమహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల



**యాదగిరిగుట్ట జూలై 11 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట, రాయగిరి లోని అభయ అరణ్యంలో అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహెూత్సవం కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్యఅతిథిగా పాల్గొని అభయారణ్యంలో ఉన్న పార్కును సందర్శించారు. అక్కడే ఉన్నటువంటి బండరాళ్లపై గీసిన చిత్రాలను పరిశీలించి సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం వన మహెూత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాకాలం సీజన్లో వర్షాలు పడకపోవడానికి ప్రధాన కారణం పడవలు లేకపోవడమేనని అన్నారు. వాతావరణాన్ని పరిరక్షించడం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగ సత్యనారాయణ, తాజా మాజీ ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## నల్లు పెంచలమ్మను ఇబ్బంది పెడితే సహించేదిలేదు అంటున్న యానాదుల సంక్షేమ సంఘం



**రాపూర్ జూలై 11 (అఖండ భూమి న్యూస్):** రాపూర్ మండలం తెగచెర్ల గ్రామంలో యానాది కలమునకు చెందిన మహిళ నల్లు పెంచలమ్మ ను ఇబ్బంది పెడితే సహించేది లేదు తెగచెర్ల చింతోపు యానాది కాలనీ స్మశాన దారి సమస్యను పరిష్కరించాలి యానాదుల సంక్షేమ సంఘం డిమాండ్ ఈ రోజు యానాదుల సంక్షేమ సంఘం బృందం రాపూరు మండలం తెగచెర్ల గ్రామంలో పర్యటించింది.రోడ్డు పక్కన బంకు పెట్టుకుని జీవనం సాగిస్తున్న యానాది మహిళను ఇబ్బందిపెట్టేందుకు కొంతమంది ప్రయత్నిస్తుండగా, పరిశీలించి వాస్తవాలు తెలుసుకోవడమైనది. అనంతరం చింతోపు యానాది కాలనీ స్మశాన దారి సమస్య పరిశీలించి పై విషయాలను అధికారుల దృష్టి కి తీసుకెళ్లి పరిష్కరిస్తామని హామీ ఇవ్వడమైనది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర అధ్యక్షులు కెసి పెంచలయ్య, జిల్లా అధ్యక్షులు మానికల మురళీ, మహిళా అధ్యక్షురాలు చెంబేటి ఉష, ఉపాధ్యక్షులు యల్లంపల్లి పెంచలయ్య, ఆర్గనైజింగ్ సెక్రెటరీ హరి, గాలి శీనయ్య పాల్గొన్నారు.

## సెంట్రల్ జోన్ డిసిపి శ్రీనివాస్ ను కలిసిన వెంకటయ్య



**యాదగిరిగుట్ట జూలై 11 (అఖండ భూమి న్యూస్):** సెంట్రల్ జోన్ డిసిపి శ్రీనివాస్ ను శుక్రవారం నాడు కురుమ సంఘం రాష్ట్ర నాయకులు, బిఆర్ఎస్ పార్టీ యాదగిరిగుట్ట మండల అధ్యక్షులు కర్రె వెంకటయ్య మర్యాదపూర్వకంగా కలిసి శ్రీలక్ష్మి నరసింహ స్వామి వారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట తాజా మాజీ మున్సిపల్ కౌన్సిలర్ ఆవుల సాయి యాదవ్, నాయకులు గుణగంటి బాబురావు గౌడ్, రవి, వెంకన్న, మనీ, తదితరులు పాల్గొన్నారు....

## ప్రజల మనిషి ఎమ్మెల్యే పై ఆరోపాలు చేస్తే సహించేది లేదు

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మహేందర్ హెచ్చరిక....



**రాజపేట జూలై 11 (అఖండ భూమి న్యూస్):** గత 18 నెలలుగా నిరంతరం ప్రజల మధ్యలో ఉంటూ, నియోజకవర్గ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యపై తమ రాజకీయ లబ్ధి కోసం అసత్యపు ఆరోపణలు చేస్తే సహించేది లేదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిలే మహేందర్ గౌడ్ హెచ్చరించారు. శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రాజపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యేగా తనకు ప్రభుత్వం నుండి అందే గౌరవ వేతనాన్ని అనేకమంది పేదల కుటుంబాలకు చెందిన పెళ్లిలకు, అత్యవసర సేవల కోసం వినియోగిస్తున్న అంబులెన్స్ ద్వారా ఖర్చు చేస్తున్న విషయాన్ని బిఆర్ఎస్ నేతలు గమనించాలని అన్నారు. ఇటీవల వాసాలమర్రి గ్రామంలో కేసీఆర్ దోస్తు ఆకుల ఆగవకు బహిరంగంగా వేదికపై నుండి ఇంటి నిర్మాణం కోసం లక్ష రూపాయల ఆర్థిక సహాయం చేసిన విషయం కండ్లుండి చూడలేని కబోదిలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. బిఆర్ఎస్ నాయకులకు ప్రభుత్వ విప్ లెక్కలు చెప్పాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. గత పది సంవత్సరాలు సాధారణ స్థాయి నుండి వచ్చిన వారు ప్రజల డబ్బును దంచుకొని మూటలు కట్టుకొని తమ పిల్లలను విదేశాలకు పంపించిన విషయాన్ని మరచిపోయారా అని ప్రశ్నించారు. ప్రజల మనిషిని విమర్శిస్తే నియోజకవర్గం ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు...

## భాషా పండితుల పదోన్నతుల వార్షికోత్సవం

భేరి రామచందర్ యాదవ్



**హైదరాబాద్ జూలై 11 (అఖండ భూమి న్యూస్):** రవీంద్రభారతిలో జులై 15వ తేదీన ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు ఆర్ యూ పి పి టి ఎస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భాషా పండితుల పదోన్నతుల వార్షికోత్సవ కార్యక్రమానికి పరిగి నియోజక వర్గం కంటెస్టెడ్ ఎమ్మెల్యే,బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ ను ఆహ్వానించడం జరిగింది. ఆహ్వాన పత్రం అందుకున్న బేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ ఇంత చక్కని కార్యక్రమానికి నన్ను ఆహ్వానించినందుకు కృతజ్ఞతలు తెలిపారు. భాష అనేది చాలా గొప్ప నైనదని భాష అనేది మనలోని భావవ్యక్తీకరణ అన్నారు. ఈ కార్యక్రమం నిర్వాహకులు శానమోని నరసింహులు రాష్ట్ర అధ్యక్షులుశశి యాదవ్ ప్రధాన కార్యదర్శి కార్యవర్గ సభ్యులు. తెలుగు భాష ఉపాధ్యాయుల పాత్ర భాషా పండితుల పదోన్నతి కృతజ్ఞత సభ నిర్వహించడం జరుగుతుందన్నారు, శానమోని నరసింహులు రాష్ట్ర అధ్యక్షులు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం 33 జిల్లాల నుండి భాషా పండితులు భాషా ఔత్సాహికులు పెద్ద ఎత్తున తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బేరి రామచంద్రర్ యాదవ్ పిలుపునిచ్చారు,ఈ ఆహ్వాన ప్రక్రియ కార్యక్రమంలో అధ్యక్షులు నరసింహులు సంయుక్త కార్యదర్శి ఎండి. ఆమెర్ పాషా, గౌరవాధ్యక్షులు గోపాల్ జి వెంకటస్వామి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ప్రహరీ గోడ నిర్మించండి

ఎమ్మెల్యేకు విద్యార్థులు, ప్రజల విజ్ఞప్తి....





**సదాశివ నగర్ జూలై 11 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా సదాశివ నగర్ మండలంలోని భూంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రహరీ గోడ శిథిలవస్థకు చేరి, కూలిపోయిన విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఇలాంటి స్పందన లేదని గ్రామ ప్రజలు అన్నారు. వెంటనే ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ స్పందించి పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణాన్ని చేపట్టి విద్యార్థులకు అసౌకర్యం లేకుండా విద్య బోధన అందించే కృషి చేయాలని డిమాండ్ చేశారు. ప్రహరీ గోడ లేకపోవడం వలన పాఠశాల అసాంఘిక కార్యకలాపాలకు అడ్డగా మారిందని అన్నారు. పాఠశాల ఆవరణలో వివిధ వ్యర్థాలు కనిపిస్తున్నాయని చెప్పారు. గుర్తుతెలియని వ్యక్తులు నీటి కొళాయిలను విరగగొట్టడంతో విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణం కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు....

## పలు కార్యక్రమాలలో పాల్గొన్న గొంగిడి దంపతులు





**యాదగిరిగుట్ట జూలై 11 (అఖండ భూమి న్యూస్):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు జన్మదిన సందర్భంగా శుక్రవారం నాడు ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి మోత్కుపల్లి నరసింహులుకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆలేరు పట్టణ కేంద్రంలోని డయాలసిస్ పేషెంట్స్ తో పాటు అటెండెన్స్ గా వచ్చిన కుటుంబ సభ్యులు వెయిటింగ్ హాల్ లో కూర్చునప్పుడు వేడి తీవ్రత వలన అనేక ఇబ్బంది పడుతున్నారని డయాలసిస్ కేంద్ర సిబ్బంది ద్వారా తెలుసుకున్న ఆమె హిల్ సంస్థ ద్వారా అందించిన విశ్రాంతి గదిలో ఎయిర్ కూలర్ ను వెయిటింగ్ హాల్ లో సిబ్బంది ద్వారా ఏర్పాటు చేయించారు. అనంతరం ఆత్మకూర్ ఎం మండలంలోని సర్వేపల్లి గ్రామానికి చెందిన నిమ్మ రాజశేఖర్ రెడ్డి మాతృమూర్తి దశదినకర్మలో పాల్గొని, ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మోట కొండూరు మండలంలోని కాటేపల్లి గ్రామంలో గల ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ లిమిటెడ్ 2 పరిశ్రమలో నూతనంగా ఏర్పాటు చేసిన బిఆర్ఎస్కెవి జెండాను మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఆలేరు తాజా మాజీ చైర్మన్ పస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, పంతం కృష్ణ, జింకల రామకృష్ణ, బింగి రవి, మోర్తల రమణారెడ్డి, ఎండి ఫయాజ్, టింకు, కటకం బాలరాజ్, బాసాని ప్రశాంత్, బిఆర్ఎస్కెవి నాయకులు, తదితరులు తదితరులు పాల్గొన్నారు....

అఖండ భూమి

శనివారం 12-07-2025

## పేరుకే పాత తాలుక కేంద్రం దోమకొండ

హైదరాబాద్ కు బస్ సౌకర్యం కోసం కృషి చేయాలని కోరుతున్న మండల ప్రజలు,వ్యాపార వేత్తలు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 11 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రం బస్టాండ్ నుంచి తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ కు బస్సు సౌకర్యం లేక మండల ప్రజలు అవస్థలు పడుతున్నారు.గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉన్నప్పుడు మేడ్చల్ డిపో నుంచి దోమకొండ , బీబీపేట్ నుంచి హైదరాబాద్ వరకు బస్సు సౌకర్యం ఉండేదని, ఎందుకు బంద్ అయిందో అయోమయ స్థితి లో ప్రజలున్నారు.ప్రభుత్వాలు మారినా ప్రజలకు రవాణా సౌకర్యాలు కల్పించకపోవడంతో మండల ప్రజలు నాయకులు స్వార్ధ ప్రయోజనాలకే పరిమితమయ్యారని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా మండల నాయకులు ఆలోచించి దోమకొండ నుంచి హైదరాబాద్ కు బస్ సౌకర్యం కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

## 16న తెలంగాణ యూనివర్సిటీ రెండవ స్నాతకోత్సవం




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 11 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ యూనివర్సిటీ రెండో స్నాతకోత్సవం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సుధాకర్ గౌడ్ శుక్రవారం తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ, పూర్వ సంచాలకులు డాక్టర్ చంద్రశేఖర్ ముఖ్య అతిథులుగా హాజరైతునట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ నుండి పీహెచ్డీ పూర్తి చేసుకున్న విద్యార్థులకు వివిధ విభాగాల్లో ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు గోల్డ్ మెడల్స్ ప్రధానం ఉంటుందని తెలిపారు. విద్యార్థులు పూర్వ విద్యార్థులు మేధావులు హాజరై స్నాతకోత్సవం విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

## సంక్షేమ పథకాల అమలులో చంద్రబాబు కి సాటిలేరు..!



**ఉదయగిరి జూలై 11 (అఖండ భూమి న్యూస్):** ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి సాటి లేరని ఉదయగిరి మండల అధ్యక్షులు చింతనబోయిన బయన్న యాదవ్ అన్నారు. ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ గారి ఆదేశాల మేరకు గురువారం బండగానిపల్లి పంచాయితీ లింగమనేని పల్లి గ్రామంలో సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించారు. ప్రజల అభిప్రాయాల్ని అడిగి తెలుసుకోగా వారు ఎంతో సంతోషాన్ని వ్యక్తం చేశారు. త్వరలోనే మరిన్ని పథకాలు అందుతాయని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో 40వ బూత్ ఇంచార్జ్ మూలే రఘురామిరెడ్డి, బొజ్జ నరసింహులు, మట్ల నాగయ్య, కొండలరావు, ఈర్ల శంకర్, షబ్బీర్, బరిగి రమణయ్య మరియు టిడిపి నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రజల నుండి విశేష స్పందన లభించింది.

## పిట్టలపాడు లో పాఠశాల లేక ఎన్ ఆర్ ఎస్ టి సి కేంద్రాన్ని ఏర్పాటు చెయ్యండి.

నిరక్షరాసులవుతున్న 40 మంది పివిటిజి పిల్లలకు విద్యా సౌకర్యం కల్పించండి.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జూలై 11 (అఖండ భూమి న్యూస్):** నలభై మంది పిల్లలు ఉండి నేటికీ పాఠశాల లేక ఎన్ ఆర్ ఎస్ టి సి కేంద్రం కానీ కల్పించలేని పిట్టలపాడు గ్రామంలో తక్షణమే పాఠశాల ఏర్పాటు చేయాలని భుదరాళ్ల పంచాయితీ పిట్టలపాటు పీవీటిజి గిరిజనులు మర్రి ఈశ్వరరావు, జోగిరాజు, చంటిబాబు తోపాటు సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ, వార్డు సభ్యులు సంజీవ్ లు స్పేషల్ డిప్యూటీ కలెక్టర్ ఎంవిఎస్ లోకేశ్వరరావు కు వినతి పత్రం అందించారు. ఈ మేరకు పాడేరు లో శుక్రవారం నిర్వహించిన మీ కోసం కార్యక్రమంలో విరాంతా వెళ్లి పిట్టలపాడు లో పాఠశాల లేక ఎన్ఆర్ఎస్ టి సెంటర్ కల్పించక సుమారు 40 మంది విద్యార్థులు నిరక్షరాసులుగా మిగిలిపోతున్న పరిస్థితినీ స్వయంగా వివరించినట్లు తెలిపారు. పిట్టలపాడు గ్రామంలో సుమారు 70కుటుంబాలు,40 మంది బడి ఈడు పిల్లలు ఉన్నారని తెలిపారు. గతంలో ఇక్కడ ఎన్ ఆర్ఎస్టిసి కేంద్రం ఉండేదనీ కాలక్రమేణా దీనిని గత ప్రభుత్వం రద్దు చేసినట్టు ఈ పిర్యాదు లో తెలిపారు. ప్రస్తుతం పిట్టలపాడు లో 40పిల్లలు పాఠశాల లేక వృథాగా ఉన్నట్టు తెలిపారు. మా గ్రామానికి విద్యా శాఖ అధికార్లు తక్షణమే స్పందించి నూతనంగా పాఠశాల లేని పక్షంలో నాన్ రెసిడెన్షియల్ స్పెషల్ ట్రైనింగ్ సెంటర్ నైన ఏర్పాటు చేసి మా పిల్లల భవిష్యత్ నీ తీర్చిదిద్దాలని ఆయా పిట్టలపాడు పిల్లల తల్లిదండ్రులు మరియు భూదారాళ్ళ సర్పంచ్ సాగిన ముత్యాలమ్మ, వార్డు సభ్యులు సంజీవ్ కు ఈ వినతి పత్రాన్ని అందించినట్లు తెలిజేశారు.

## నాతవరం కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ నియామకం

అప్పి రెడ్డి మహాలక్ష్మి




**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూలై 11 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ గా ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినందున నాతవరం కోఆపరేటివ్ బ్యాంకు పరిధిలోగల రైతులు అభిమానులు తెలుగుదేశం జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలియజేశారు

## చిట్టింపాడు లో రైతులకు వరి విత్తనాలు పంపిణీ .



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూలై 11 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని ఖరీఫ్ సీజన్ ప్రారంభం కానుండటంతో పండించే రైతులకు అవసరమైన వరి విత్తనాలను ముందుగానే సరఫరా చేస్తున్నట్టు స్థానిక ఎంపీటీసీ బిడిజాన అప్పారావు, స్థానిక సర్పంచ్ లు నేమాల నూకాలమ్మ, ఉల్లి నర్సమ్మ లు అన్నారు. కొయ్యూరు మండలం చిట్టింపాడు సచివాలయం వద్ద శుక్రవారం స్థానిక ఎంపీటీసీ బిడిజాన అప్పారావు,సర్పంచ్ లు నూకాలమ్మ, సర్పంచ్ ఉల్లి నర్సమ్మ , ఏ ఏ ఒ రాజేష్ ల ఆధ్వర్యంలో వారి చేతులమీదుగా 120 మంది రైతులకు సుమారు 3 టన్నుల పలు రకాల వరి విత్తనాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎంపీటీసీ అప్పారావు మాట్లాడుతూ ఈ ఏడాది వరి విత్తనాలను ముందుగానే సిద్ధం చేసినట్టు తెలిపారు. ఆశించినంతగా ప్రకృతి సహకరించటం లేదన్నారు. ఏ ఏ ఒ రాజేష్ మాట్లాడుతూ అర్ జె ఎల్, సాంభ మసూర్, జీలకర్ర సన్నాలు,1121,1224 వంటి వరి రకాల విత్తనాలను పంపిణీ చేసినట్టు తెలిపారు. రైతుల అవసరాన్ని బట్టి రెండవ విడత విత్తనాలు పంపిణీ చేస్తామని వాటిని ఇప్పటికే ఏ ఓ భాను ప్రియాంక ప్రతిపాదన చేసినట్టు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, వై సీ పీ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

## పెరుగుతున్న జనాభా తో ఆర్థిక అసమానతలపై అవగాహన సదస్సు



**కొయ్యూరు, అల్లూరి జిల్లా జూలై 11 (అఖండ భూమి న్యూస్):** ప్రపంచ జనాభా దినత్సవం పురస్కరించుకుని మర్రిపాలెం మహిళా డిగ్రీ కళాశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కె.డీఎంసుధా అధ్యక్షతన విద్యార్థులకు దేశంలో పెరుగుతున్న జనాభతో రోజు రోజుకూ ఆర్థిక అసమానతలతో ఏర్పడుతున్న సమస్యలను అధిగమించుటపై డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ వికేటీ మహాలక్ష్మి మాట్లాడుతూ నేడు జనాభా పెరుగుదలతో కలిగే ఆర్థిక అసమానతలు, అంతరిస్తున్న పురాతన ఆచార ధర్మాలు తదితర వాటిపై వివరించారు.ఈ సమావేశంలో అధ్యాపకులు బి. కృష్ణ, పి. మంగమ్మ, రాజబాబు, శ్రీనివాస్ బి. కుమారి శ్రీవిద్య, మేరి పుష్ప, శేఖర్ భువనేశ్వరి తదితరులు పెరుగుతున్న జనాభా నిరుద్యోగ సమస్య, తదితర అంశాలపై విద్యార్థి లకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సీతామహాలక్ష్మి, రమణమ్మ, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి చిత్రపటానికి పాలాభిషేకం

బీసీలకు 42% రిజర్వేషన్ల ద్వారా బీసీలకు సముచితస్థానం....

**యాదగిరిగుట్ట జూలై 11 (అఖండ భూమి న్యూస్):** బీసీలకు 42% రిజర్వేషన్లు అమలు చేయడానికి రాష్ట్ర మంత్రివర్గ నిర్ణయం ద్వారా బీసీలకు సముచిత స్థానం కల్పించినట్లు అవుతుందని ప్రభుత్వ విప్ , ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను ఆమోదించడాన్ని హర్షిస్తూ శుక్రవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించే దిశగా చారిత్రాత్మకంగా నిలిచిపోయే నిర్ణయాన్ని రాష్ట్ర మంత్రివర్గం నిన్న తీసుకుందని కొనియాడారు. ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ కేబినెట్ ప్రత్యేక ఆర్డినెన్స్ ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్లను అమలు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానం చేయడం దేశ రాజకీయాలను ప్రభావితం చేసే అంశం అని అన్నారు. బీసీ వర్గాల ఆకాంక్షలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం న్యాయంగా, గౌరవంగా సంస్థ స్థానం కల్పించిందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ ఆలోచనలను తెలంగాణలో కార్యరూపం దాల్చుతున్న తీరు గర్వకారణం అని అన్నారు. బీసీలకు పెద్దపీట వేస్తూ పాలనను ముందుకు నడిపిస్తున్న




ఘనత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిదేనని కితాభిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన నాయకుడిగా ఉన్నా% ఎస్సీ ఉపవర్గీకరణ, కులగణన, బీసీలకు 42% రిజర్వేషన్లు వంటి చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకోవడం ద్వారా సబ్బండ వర్గాల, సామాజిక న్యాయపట్ల ఉన్న నిబద్ధతకు నిదర్శనం అని కొనియాడారు.సామాజిక న్యాయం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిపిసిపి ప్రధాన కార్యదర్శి జనగాం




ఉపేందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగ సత్యనారాయణ, రాజా మాజీ మున్సిపల్ చైర్మన్ ఎరుకల సుధా హేమెందర్ గౌడ్, పట్టణ అధ్యక్షుడు బందారపు బిక్షపతి గౌడ్, సీనియర్ నాయకులు గుండ్లపల్లి భరత్ గౌడ్, ముక్కెర్ల మల్లేష్ యాదవ్, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....

## సాయిబాబాగుడి ఆలయ కమిటీ పర్మిషన్ తోనే మా స్థలంలోకి వచ్చిన స్లాబ్ కట్ చేశా... కారుకొండ శ్రీను



బండారు రాజా అనే వ్యక్తి మా స్థలంపై కన్నేసి అనేక ఇబ్బందుల గురిచేసాడు... కొత్త శ్రీనివాస్ రెడ్డి

**కాకినాడ జిల్లా జగ్గంపేట జూలై 11 (అఖండ భూమి న్యూస్):** స్థానిక గోకవరం రోడ్ లోని నూతనంగా నిర్మిస్తున్న సాయిబాబా గుడి పై వచ్చిన వివాదం దానిపై విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన స్థల యజమానులు కారుకొండ శ్రీనివాసరావు, కొత్త శ్రీనివాస రెడ్డి ముందుగా కారుకొండ శ్రీను మాట్లాడుతూ 2019 సంవత్సరంలో కొత్త శ్రీనివాస రెడ్డి అనే వ్యక్తి దగ్గర 50 గజాల స్థలం కొనుగోలు చేయడం జరిగిందని అక్కడ చిన్న షాప్ కూడా ఏర్పాటు చేసుకుంటున్నామని అయితే సాయిబాబా గుడి నిర్మాణానికి కొద్దిగా స్థలం కావాలంటే నాలుగు అడుగుల స్థలం ఇవ్వడం జరిగిందని అయితే ఆరడుగుల స్థలం వరకు స్లాబ్ చేయడంతో మా స్థలంలోకి వేసిన రెండు అడుగులు స్లాబ్ గుడి కమిటీ పెద్దలకు తెలియజేసి తొలగించడం జరిగిందని అన్నారు. దానికి సంబంధించిన డాక్యుమెంట్లు కూడా మీడియా ప్రతినిధికి చూపించడం జరిగింది. ఈ సందర్భంగా కొత్త శ్రీనివాస్ మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా ఈ స్థలంలో కరెంట్ బిల్లు, పంచాయతీ కులాయి బిల్లు కట్టుకుంటూ డాక్యుమెంట్స్ మూడు లింకులు డాక్యుమెంట్స్ కోర్టు ఆర్డర్ తో సహా ఇ క్కడ నివసిస్తున్న మాపై బండారు రాజా అనే వ్యక్తి స్థలం మాకు అమ్ము ఇక్కడ మేము షాపింగ్ కాంప్లెక్స్ షాట్ లో నిర్మించుకుంటాం అని అడగడం మేము అమ్మమని చెప్పడంతో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వచ్చిన తర్వాత మమ్మల్ని అనేక రకాలుగా ఇబ్బందులు గురి చేశారని తర్వాత మాజీ శాసనసభ్యులు అప్పటి శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు పిలిచి సాయిబాబా ఆలయానికి కొద్దిగా స్థలం ఇచ్చి మిగతా స్థలాన్ని మీకు స్వాధీనం చేస్తామని చెప్పడంతో ఆలయ నిర్మాణానికి అంగీకరించడం జరిగిందని కానీ మాకు వారి స్థలం స్వాధీనం చేయకపోవడంతో కోర్టు ద్వారా మేము ఆర్డర్ తెచ్చుకున్నామని తెలియజేశారు. జగ్గంపేటలో అనేక రకాల కబ్జాలు చేస్తున్న బండారు రాజా దెయ్యాలు వేదాలు వల్లించినట్టుగా ఈరోజు మాట్లాడడం విడ్డూరంగా ఉందని ఆఖరికి రాజశేఖర్ రెడ్డి విగ్రహాన్ని కూడా తన కబ్జాలకు ఉపయోగించుకున్నారని వారు తెలియజేసారు. ఈ గుడి వివాదానికి రాజకీయ నాయకులకు ఏమి సంబంధం లేదని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పలువురు పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## దమ్ముంటే వైసీపీ నాయకులు మా ప్రశ్నలకు సమాధానం చెప్పాలని టిడిపి నాయకులు సుబ్బారావు డిమాండ్ చేశారు

**కాకినాడ జిల్లా జూలై 11 (అఖండ భూమి న్యూస్):** జగ్గంపేటలో శుక్రవారం సాయంత్రం కాకినాడ జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి, జగ్గంపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోదిరెడ్ల సుబ్బారావు ఆధ్వర్యంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో బోదిరెడ్ల సుబ్బారావు మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం జగ్గంపేటలో వైసిపి నాయకులు మీడియా నిర్వహించిన మీడియా సమావేశంలో వాళ్ల చేసిన వ్యాఖ్యలను సుబ్బారావు తీవ్రంగా ఖండించారు.. జగ్గంపేట మండల పార్టీ వైసీపీ అధ్యక్షుడు రావుల గణేష్ రాజా అనే వ్యక్తి స్థాయికి మించి మాట్లాడరాదని అనడంపై సామాన్యుడు రాజకీయం చెయ్యకూడదా అని సుబ్బారావు ప్రశ్నించారు. ఆరోజు మీయొక్క సమావేశంలో మీ యువ నాయకుడు వయసుకు మీరు మా ఎమ్మెల్యేను ఏవో మాటలు అంటూ ఉంటే పక్కనున్న మీరు ఇది తప్పు అని చెప్పలేరా అప్పుడు గుర్తుకు రాలేదా మీకు అని అన్నారు. మీ స్థాయి మీరు గుర్తు తెచ్చుకోవాలని నేనైతే మా నాన్నగారు బుదిరెడ్ల తాతారావు గారు పంతం పద్మనాభం గారి దగ్గర నుంచి రాజకీయం చేయడం మొదలైంది అన్నారు. మా తల్లి రెండుసార్లు ఎంపీటీసీ చేయడం జరిగిందని రాజకీయంగా మా కుటుంబం పంతం చంటిబాబు తోట సుబ్బారావు దగ్గర నుంచి ఉందన్నారు... రాజా గారు మీ స్థాయి ఏంటో ఇప్పటికైనా తెలుసుకుని మాట్లాడాలని సూచించారు .కోడిపందాలపై మీరు మాట్లాడడం జరిగింది సంప్రదాయ క్రీడగా సంక్రాంతి పండుగలో ఎవరైనా పాల్గొంటారని తెలియజేశారు. ఇసుక మాఫియా అని మీరు మాట్లాడటం జరిగిందని ప్రస్తుతం కూటమి ప్రభుత్వం వచ్చాక ఇసుక ఉచితంగా అందించడం జరుగుతుందన్నారు. గతంలో మీ ప్రభుత్వము లాగా ఇసుక మొత్తం వైసిపి కార్యకర్తలు దోచుకు తినడం లేదన్నారు. పేదవాడి ఇల్లు కట్టుకుంటే ఉచితంగా సామాన్యుడికి ఇసుకందించే ప్రభుత్వం మాది అన్నారు. ఈ ఉచిత ఇసుకను మీ వైసీపీ కార్యకర్తలు కూడా ఏలేరు గాని, గోదావరి ఇసుక గాని ఎక్కడైనా సరే ఉచితంగా తీసుకువెళు _న్నారని అది గుర్తించాలన్నారు. మీ గ్రామంలో మీ స్థాయితో ఇకనైనా తెలుసుకుని ఎదుటి వారిపై విమర్శలు చేయాలని ఘాటుగా సూచించారు. అదేవిధంగా పెద్దలను గౌరవించాలని సంస్కారం మీ యువ నాయకుడికి నేర్పించాలని సూచించారు. ఇటీవల జరిగిన మినీ మహానాడులో మేమంతా తోట వెంకటాచలం పుష్కర ఎత్తిపోతల పథకం పేరును మార్చాలంటూ తీర్మానం చేయడం



జరిగిందన్నారు. అయితే మా యువ నాయకుడు జ్యోతుల నవీన్ కుమార్ దీనిపై స్పందిస్తూ ఎట్టి పరిస్థితుల్లోనూ ఇది నేను అంగీకరించినని, పెద్ద మనసుతో ఆ పేరును ఏమాత్రం తొలగించేందుకు కుదరదని తీర్మానాన్ని తిరస్కరించడం జరిగిందని గుర్తు చేశారు.ఇది సంస్కారవంతమైన నాయకుడు లక్షణం అన్నారు. ముఖ్యంగా కరటూరి శ్రీనివాస్ అనే వైసీపీ నాయకుడు గత 15 సంవత్సరాలుగా నేను జగ్గంపేట నియోజకవర్గం లో చూడలేదన్నారు... ఆ యొక్క కరటూరి శ్రీనివాస్ 15 సంవత్సరాల క్రితమే జగ్గంపేట నియోజకవర్గం లోని సీతానగరం గ్రామాన్ని విడిచి వెళ్లిపోవడం జరిగిందన్నారు.. ఈ మధ్యకాలంలో ఆయనకు ఒక పదవి ఇవ్వడంతో అభివృద్ధి ముసుగులో అవినీతి కనపడలేదా అనడం జరిగిందని అయితే మామిడాడ గ్రామంలో సొంత పొలంలో మట్టి మైనింగ్ వాళ్లకు బిల్లులు చెల్లిస్తూ తోలుకోవడం జరుగుతుందన్నారు.. నిజంగా అక్కడ అవినీతి జరిగితే అదే గ్రామ సర్పంచ్ మీ వైసీపీ నాయకుడే అవసరమైతే మీరు వచ్చి చూసుకోండి అంటూ సవాల్ విసిరారు. చంటిబాబు ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మీరు చెరువుపై పోరాడారని ఆయన అనడం ఆ అంశం హై కోర్టులో ఉండటం వల్ల దానిని ఎవరూ మాట్లాడడానికి సరిపోరన్నారు.. అవసరమైతే మాజీ ఎమ్మెల్యే మీరు వైసీపీలోనే ఉన్నారు కనుక ఆయనతోనే మాట్లాడుకుని వివరణ తెలుసుకోవాలన్నారు.. అదేవిధంగా ఆయన మాట్లాడుతూ ఉంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్టు ఉందన్నారు.. కరటూరి చారిటబుల్ ట్రస్ట్ పేరుతో సీతానగరంలో ఉన్నటువంటి పెద్ద భవనానికి 274 విద్యుత్ సర్వీస్ నెంబర్లో 14 లక్షల 79,000 కరెంట్ బిల్లు బకాయి పెట్టింది మీరు కాదా అని ప్రశ్నించారు.. ఇటువంటి మీరు అవినీతి కోసం మాట్లాడ్డానికి ఎంతవరకు తగదని అన్నారు. ఇది అవినీతి చేయడం, ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేయడం అంటే గుర్తించుకోవాలన్నారు.. అధికారంలో ఉన్నంతసేపు చారిటబుల్ ట్రస్ట్ అడ్డుపెట్టుకొని అధికారం పోయాక మూసేయడం జరిగిందన్నారు. గతంలో లైన్స్ క్లబ్ వారు లైట్లు ఇస్తే వాటిని పంచాయతీ ఎలక్షన్లకు ఆయన గారి వార్డులో ఓటర్లకు పంపిణీ చేసుకోవడం జరిగిందన్నారు.. దీనికి పల్లెటూరి శ్రీనివాస్ గారు తప్పనిసరిగా సమాధానం చెప్పాలన్నారు. అదేవిధంగా ఆయన సోదరుడు కరుటూరు వీర్రాజు అనే వైసిపి నాయకుడు ఆయన పెద్దవాడైనా సరే విమర్శించడం తప్పడం లేదన్నారు.ఎందుచేతనంటే ఆ కరుటూరి వీర్రాజు గారు నిర్మించిన రైస్ మిల్లు చేసే వ్యాపారమంతా లెఫ్ట్ వ్యాపారం కాదా అని ప్రశ్నించారు.. రేషన్ బియ్యం కొని,అమ్మడం లేదా చూసుకోవాలన్నారు. నిజాయితీగా సంపాదిస్తే చెప్పవచ్చునన్నారు.. మీరు ఎంత మాట్లాడినా ప్రతిదానికి సమాధానం చెప్పేందుకు నేను సిద్ధంగా ఉన్నాను... దమ్ముంటే మీరు నన్ను ప్రశ్నించండి అని సవాల్ విసిరారు... అదేవిధంగా రావుల గణేష్ రాజా అనే వ్యక్తి ఐఎస్ఎల్ కోసం చెప్పడం జరిగిందని మీకు దమ్ము ధైర్యం ఉంటే మా ఊరు వచ్చి ఎంక్వయిరీ చేసుకుని నిరూపించాలని ఆనాడే మీ నాయకుడు చెప్పడం జరిగిందని గుర్తు చేశారు... అంతేతప్ప అవాకులు చవాకులు పేలుతే ఊరుకునేది లేదన్నారు. ముఖ్యంగా మా యువ నాయకుడు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా ఎంతోమంది నిరుపేద కుటుంబాలకు పెళ్లి చేసుకునే వధువు వరుడుకు 20వేల రూపాయలు చొప్పున లక్షల రూపాయల్లో అందిస్తున్న ఘనత మా నాయకుడిదన్నారు.. ఏనాడైనా మీ నాయకుడు ఒక్క రూపాయి ఎవరికైనా ఇచ్చిన పాపన్న పోలేదన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగు యువత అధ్యక్షులు గండే కాశీ, సుమన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వల్లి, తెలుగు యువత ఉపాధ్యక్షులుబద్ది సురేష్, వీరబత్తుల జగన్ తదితరులు పాల్గొన్నారు..

## ప్రతి ఒక్కరికి సంక్షేమం అందిస్తున్న కూటమి ప్రభుత్వం



ఎస్.కోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి.





**వేపాడ జూలై 11 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ ఏడాది పాలనలో ప్రతి ఒక్కరికి సంక్షేమ ఫలాలు అందించడమే కాక పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి అన్నారు. మండలంలోని బాణాది గ్రామంలో తొలి అడుగు ఇంటింటికి టిడిపి కార్యక్రమం శుక్రవారం నిర్వహించారు. పోతంపేట - బానాది గ్రామాల మధ్య గల రెడ్డిపాలెం గెడ్డ కల్వర్ట్ నిర్మించాలని ఎమ్మెల్యేని ప్రజలు కోరారు.అలాగే బాణాది గ్రామంలో గల ఎస్సీ కాలనీలో విద్యుత్తు సమస్యని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే సంబంధిత విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి త్వరలోనే పరిష్కరించాలని ఆదేశించారు. గ్రామంలో ప్రజలు ఎమ్మెల్యేకి పలు సమస్యలను విన్నపించుకోగా త్వరలోనే వాటిని పరిష్కరిస్తానని తెలిపారు.ప్రతి ఒక్కరితో మమేకమవుతూ,ఇంటింటికి వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించిన ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఏడాది పాలనలో ప్రభుత్వం అమలు చేసిన తల్లికి వందనం,దీపం పథకం,ఎన్టీఆర్ భరోసా పింఛన్లు, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ వంటి అంశాలను, రాబోవు రోజుల్లో చెయ్యబోయే సంక్షేమ,అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. అలాగే సంక్షేమం కోసం చేసిన మంచి పనులను వివరించే కరపత్రాలను ప్రజలకు అందజేశారు.ఈ సందర్భంగా ప్రజలు తెలిపిన సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు.ప్రతి ఇంటికి వెళ్లి వారి యోగక్షేమాలు అడిగి, వారికి అందుతున్న సంక్షేమ పథకాలను అడిగి తెలుసుకున్నారు. పెన్షన్,తల్లికి వందనం మరియు ఉచిత గ్యాస్ పథకాలు అందుతున్నాయని ప్రజలు తెలియజేశారు.అనంతరం ఎమ్మెల్యే లలిత కుమారి మాట్లాడుతూ 2019లో ఒక అవకాశం పేరుతో జగన్ను సీఎం చేస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారన్నారు. ఏడాది కూటమి పాలనలో రూ.10 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయనీ, ఆరు లక్షల మందికి ఉద్యోగాలొచ్చే అవకాశం ఉందనీ పేర్కొన్నారు.ఏడాది పాలన సంతృప్తిగా ముగిసిందనీ,ఈ ఏడాది నుంచే గేర్ మారుస్తాం'అన్నారు.ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం సుపరిపాలన అందిస్తోందని ఎమ్మెల్యే లలిత కుమారి పునరుద్ఘాటించారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొంప వెంకటరావు, గిరిజన కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి లక్ష్మి,మహిళా అధ్యక్షురాలు గుమ్మడి భారతి, ఎంపీటీసీ తులసి,బల్లంకి మాజీ సర్పంచ్ జి.నాగరాజు,వైస్ సర్పంచ్ పల్లి ధనుంజయ్,గుంటపల్లి దేముడు నాయుడు,రంధి మహేష్,కోన సత్యం,నిరుజోగి బంగారు నాయుడు,జి. రామకృష్ణ, మండల పరిధిలో గల అనుబంధం విభాగాల నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

శనివారం 12-07-2025

# సబ్ స్టేషన్ ను భూమి పూజ చేసిన మంత్రి గొట్టిపాటి రవికుమార్

**రాష్ట్రంలో ఎక్కడా విద్యుత్ అంతరాయం లేకుండా నాణ్యమైన విద్యుత్ ను నిరంతరం అందించేందుకు కృషి చేస్తున్నామని, అసంపూర్తిగా ఉన్న విద్యుత్ సబ్ స్టేషన్లటిని మరమ్మత్తులు చేస్తున్నామని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు.**







**పుల్లలచెరువు జూలై 11 (అఖండ భూమి న్యూస్):** ప్రకాశం జిల్లా, పుల్లల చెరువు మండలం, ఐటివరం గ్రామంలో 33/11 కెవి సబ్ స్టేషన్ మంత్రి గొట్టిపాటి రవికుమార్, భూమి పూజచేశారు. నాలుగుకొట్ల రూపాయల ఖర్చుతో లో ఓల్టేజి సమస్యను పరిష్కారించడానికి సబ్ స్టేషన్ నిర్మించ నున్నామని,జిల్లాలో నూతనంగా మరొ ఐదు సబ్ స్టేషన్లు త్వరలో ప్రారంభిస్తున్నట్లు ఆయన తెలిపారు. ప్రతి నియోజకవర్గంలో కనీసం 10 వేల సూర్యఘర్ సొలర్ కలెక్షన్లు ఇచ్చేందుకు అధికారులు కృషి చేయాలని, వీటీవలన విద్యుత్ ఎంతో ఆదా చేయవచ్చని ఆయన తెలిపారు. ఈ ప్రభుత్వం వ్యవసాయానికి అధిక ప్రాదన్యత ఇస్తుందని రైతులకు పగటిపూటే 9 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు. భూమి పూజకు ముందు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ పాల్గొన్న ఎమ్మెల్యేలు ముత్తుముల అశోక్ కుమార్ , ఉగ్ర నరసింహ రెడ్డి , దర్శి టీడీపీ ఇంచార్జ్ గొట్టిపాటి లక్ష్మి , యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు , పరిశీలకులు నాదెండ్ల బ్రహ్మం , నూకసాని బాలాజీ వేద పండితుల మంత్రొచ్చరణ తో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు... అనంతరం మంత్రివర్యులు గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ నాకైతే చాలా ఆనందంగా ఉంది ఇలా మనందరం కలుసుకోవడం మన ఊరికి 33 / 11 కె.వి సబ్ స్టేషన్ ప్రారంభించడం జరగడం ఇలా మనమందరం కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు. అలాగే ఎర్రగొండపాలెం నియోజకవర్గ గూడూరు ఎరిక్షన్ బాబు ఓడిపోవడం చాలా బాధగా ఉందన్నారు నేనైతే చాలా బాధపడ్డాను అన్నారు. అలాగే గూడూరు ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ నియోజకవర్గానికి అమలు చేసిన పనుల్ని అవన్నీ కూడా తప్పకుండా చేస్తామన్నారు. ఇప్పటికే చాలా వరకు అమలు చేశామన్నారు తల్లికి వందనం గాని పింఛన్లు గాని సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ ని ఇలా చాలావరకు మనం చెప్పినటువంటి వి అన్ని అమలు చేశామన్నారు మహిళలకు ఉచిత ఫ్రీ బస్సులు కూడా అమలు చేస్తామన్నారు. అనంతరం ఐటివరం గ్రామంలో సుపరిపాలనలో తొలి ఏడాది, %చీ=% కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించడం జరిగింది..... ఈ కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు...

# డాక్టర్ చల్లా ఆధ్వర్యంలో ఎర్ర కాలనీలో సత్తెమ్మ తల్లి అమ్మవారికి ప్రత్యేక పూజలు





**ఆలమూరు, జూలై 11 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం ఆలమూరు ఎర్ర కాలనీలో వెలసిన సత్తెమ్మ తల్లి అమ్మవారికి ఆషాడమాసంలో శుక్రవారం ప్రత్యేక పూజలు చేయించిన ప్రముఖ వ్యాపారవేత్త, జాతీయ సేవా పురస్కార్ అవార్డు గ్రహీత,సత్తెమ్మ తల్లి అమ్మవారి ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు.ఈ సత్తెమ్మ తల్లి అమ్మవారి ఆలయ నిర్మాణం డాక్టర్ చల్లా ప్రభాకర్ రావు ఆధ్వర్యంలో జరిగినది.ఆషాఢ మాసంలో మహిళలు అధికసంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసారు.ముఖ్య అతిధిగా రావులపాలెం రూరల్ సిఐ సిహెచ్ విద్యాసాగర్ పాల్గొని మొదటి పూజ జరిపించి అమ్మవారిని దర్శించుకున్న అనంతరం సిఐ విద్యాసాగర్ ని ఆలయ కమిటీ వారు ఘనంగా సన్మానించారు.ఈ అమ్మవారికి ఇక్కడ 30 సంవత్సరాల నుండి పూజలు జరుగుతున్నాయని,అమ్మవారు ఎంతో మహిమ గల దేవత అని,కోరిన కోర్కెలు తీర్చే చల్లని దేవత అని డాక్టర్ అన్నారు.అలాగే ఈ అమ్మవారి ఆలయ అభివృద్ధికి ప్రముఖ వ్యాపారవేత్త వంటిపల్లి పాపారావు రూ.10 వేలు విరాళం ఇచ్చినారని ఆలయ కమిటీ వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రెసిడెంట్ చప్పిడి అనిల్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ రేలంగి సురేష్, సెక్రటరీ తిరణం ధనరాజు, జాయింట్ సెక్రటరీ పైడికొండల బాబి, కోశాధికారి పసుపులేటి రాంబాబు,ఆలమూరు ఎస్సై నరేష్,చల్లా నానాజీ,చల్లా భూషణం,వైస్ ఎంపిపి వాసంశెట్టి దుర్గాభవాని,ఎరుబండి సాయిబాబు,డిపిరావు,నార్గని వీరబాబు,నార్గని సెంథిల్ కుమార్,చిన్నం హరిబాబు,సామంతుల నాని,ఎరుకొండ గణేష్,లంకే వెంకటరెడ్డి,కమిటీ సభ్యులు తాడి కిరణ్ కుమార్, కస్తూరి నారాయణమూర్తి, ర్యాలి రమేష్, వాసంశెట్టి లక్ష్మణరావు, మాగాపు సాయికుమార్, కుందూరి పట్టాభిరామారావు మరియు అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జేబీబీవై తెలంగాణ గ్రామీణ బ్యాంక్ భీమా ఆధ్వర్యంలో చెక్కు మంజూరు



**బెల్లంపల్లి జూలై 11 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా పెద్దనపల్లి, కాసిపేట మండలంలో వైష్ణవి గ్రామ సంఘంలోని మహిళా మానస సంఘం స్వయం సహాయక సంఘం సభ్యురాలు కందుకూరి రాజలక్ష్మి అనే సభ్యురాలు ఇటీవల అనారోగ్యంతో మరణించడం జరిగింది.ఆమెకు సంబంధించిన జేబీబీవై తెలంగాణ గ్రామీణ బ్యాంకు కాసిపేట వారి బీమా(ఇన్సూరెన్స్)వారు శుక్రవారం రెండు లక్షల రూపాయలు చెక్కును నామినిగ ఉన్న ఆమే భర్త మురళికి అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ కొక్కెర చంద్రశేఖర్,విఓఏ సుజాత సంఘ సభ్యులు విఓ అధ్యక్షురాలు అలాగే సంఘ సభ్యులుతదితరులు పాల్గొనడం జరిగింది...

## జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 11 (అఖండ భూమి న్యూస్):** జాతీయ న్యాయ సేవాధికార సంస్థ మరియు రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల ప్రకారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి. భవానిచంద్ర గారి ఆదేశాల ప్రకారం ఈ రోజు ప్రభుత్వ డిగ్రీ కళాశాల, సదాశివపేట, నందు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య, న్యాయ అవగాహన సదస్సు నిర్వహించటం జరిగినది. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి శ్రీమతి బి. సౌజన్య గారు మాట్లాడుతూ పిల్లలకు అన్ని చట్టలపైనా అవగాహనా ఉండాలి అన్నారు. అందరు క్రమశిక్షణగా ఉండాలి అన్నారు. పిల్లల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని అన్నారు. ర్యాగింగ్, ఫోక్సో చట్టం మరియు యాసిడ్ ఎటాక్ చట్టాలపై అవగాహన కల్పించారు, అదేవిదంగా వారి యొక్క బాగోగులను కూడా చూడాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోండి అని తేలిపారు. విద్యార్ధుల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించండి అన్నారు.మంచి చదువులు చదివి ఉన్నత ఎదుగుదల ఎదగాలని అన్నారు. విద్యార్థులకు, ఉపాధ్యాయులు న్యాయ పరమైన విషయాలలో ఉచిత న్యాయ సహాయం అందిస్తామని ఏదైనా న్యాయ సహాయం కోరినచో న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయం, సంగారెడ్డిని సంప్రదించగలరు

# సీఎంబిసహాయణిదిబిచెక్కుల అందజేత



**నర్సాపూర్ కాంసెన్సీ సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 11 (అఖండ భూమి న్యూస్):** సీఎం సహాయ నిధి పథకం ద్వారా పేదలకు ఎంతో లబ్ధి చేగూరుతుందని ఈ ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి సూచించారు సిరిపురం గ్రామానికి చెందిన సార యాదగిరి 60000సార్ రామా గౌడ్ 8500 హనుమంతుల మంజుల 27000 తిమ్మి అనురాధ 22000 గత కొద్దిరోజుల క్రితం అనారోగ్యంతో ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స చేయించుకొని ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా వారికి మంజూరైన చెక్కును అందజేశారు ఈ కార్యక్రమంలో మాజీ సిరిపురం సర్పంచ్ మచ్చ నరేందర్ , సారా నాగేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు అనగా ఇట్టి చెక్కును మేడం గారి చేతుల మీదుగా నర్సాపూర్వారి స్వగృహంలో లబ్ధిదారునికి ఇప్పించడం జరిగింది

## భీంగల్ పట్టణ కేంద్రంలో పలు కార్యక్రమాలు పరిశీలించిన మున్సిపల్ కమిషనర్







**బాల్కొండ నియోజకవర్గం జూలై 11 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు శుక్రవారం నాడు భీంగల్ కమిషనర్ మార్కెట్లో షాపులని సందర్శించారు కమిషనర్ గోపు గంగాధర్ మాట్లాడుతూ దుకాణదారులు తప్పనిసరిగా మున్సిపాలిటీ లైసెన్స్ తీసుకోవాలని చెప్పారు లేని వాళ్ళు తప్పనిసరిగా లైసెన్స్ తీసుకోవాలా పాత షాపులకు రెన్యువల్ చేపించుకోవాలని షాప్ యజమానులకు తెలిపారు లైసెన్స్ లేని షాపులని జేరిమానా ఏస్తామని తెలిపారు పట్టణ దుకాణదారులందరూ తప్పనిసరిగా మున్సిపల్ ట్రేడ్ లైసెన్స్ కలిగి ఉండాలని కమిషనర్ గోపు గంగాధర్ అన్నారు. దుకాణదారులందరూ మున్సిపల్ ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని అన్నారు. మున్సిపల్ ట్రేడ్ లైసెన్స్ వారి రూమ్ కొలతల ప్రకారం ఆన్లైన్లో లో జారీ చేయడం జరుగుతుందన్నారు. పలు దుకాణంలో ట్రేడ్ లైసెన్సులను తనిఖీ చేయడం జరిగింది మరియు నూతనంగా జారీ చేయడం జరిగింది. పట్టణంలో వివిధ వార్డులో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇండ్లను కమిషనర్ పరిశీలించారు. బేస్మెంట్ పూర్తయిన ప్రతి ఒక్కరికి వారి అకౌంట్లో లక్ష రూపాయలు జమవుతున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు ప్రతి ఒక్కరు తొందరగా బేస్మెంట్ వరకు పూర్తి చేయాలన్నారు. వర్షాకాలం కాబట్టి ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం వేగవంతంగా చేసే ప్రయత్నం చేయాలని ఇంద్రమ్మ కమిటీ సభ్యులకు కమిషనర్ గోపు గంగాధర్ చెప్పారు ఇందిరమ్మ ఇండ్లకు ప్రభుత్వం డబ్బుల విషయానికి వస్తే పని జరిగినట్ల వారి వారి ఖాతాలో డబ్బులు జమ చేస్తామని కమిషనర్ తెలిపారు వారి వెంట మేనేజర్ నరేందర్ వార్డ్ ఆఫీసర్ తదితరులున్నారు

## బీసీ 42% రిజర్వేషన్ సాధించిన సందర్బంగా తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షులురాలు ఎమ్మెల్సి కవిత



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 11 (అఖండ భూమి న్యూస్):** 42 శాతం బిసి సాధించిన సందర్భంగా తెలంగాణ జాగృతి వ్యవస్థాపక అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కవితతో కలిసి సంబరంలో పాల్గొన్న తెలంగాణ జాగృతి యువజన సమైక్య రాష్ట్ర సంపత్ గౌడ్ లు శుక్రవారం పాల్గొన్నారు.బీసీ 42%రిజర్వేషన్ కోసం ఏ నలేని పోరాటం చేసి సాధించిన సందర్భంగా తెలంగాణ జాగృతి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు ఉమ్మడి నిజామాబాద్ %ం%కామారెడ్డి జిల్లా ఎమ్మెల్సి కవిత, తెలంగాణ జాగృతి యువజన సమాఖ్య రాష్ట కన్వీనర్ ఎదురుగట్ల సంపత్ గౌడ్ సంబరాల్లో పాల్గొని ఎమ్మెల్సీ కవిత ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పాల్గొన్నారు.

## మెట్టుపెల్లి ఆటో అధ్యక్షునిగ చంద్రగిరి రాజేష్ ఎన్నిక



**బెల్లంపల్లి జూలై 11 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి నియోజకవర్గం కన్నెపల్లి మండల్ మెట్టుపల్లి ఆటో యూనియన్ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైనటువంటి చంద్రగిరి రాజేష్ ను శుక్రవారం బెల్లంపల్లి ఆటో యూనియన్ అధ్యక్షులు,మంచిర్యాల జిల్లా జేఏసీ అధ్యక్షులు కట్ట రామ్ కుమార్ సన్మానం చేసి మంచిర్యాల జిల్లా జేఏసీ ఆటో యూనియన్లకు కన్నెపల్లి మండల కేంద్రం ఆటో యూనియన్ అధ్యక్షులు షేర్ ఖాన్ లు మంచిర్యాల జిల్లా జేఏసీ యూనియన్ లోకి ఆహ్వానించి సన్మానం చేసిన బెల్లంపల్లి ఆటో యూనియన్ మంచిర్యాల జిల్లా జేఏసీ అధ్యక్షులు కట్ట రామ్ కుమార్,ఆటో డ్రైవర్లు సిస్టమెటిగ్గా యూనిటీగా నడిపిస్తున్నటువంటి బెల్లంపల్లి పట్టణ మంచిర్యాల జిల్లా జేఏసీ అధ్యక్షులు కట్ట రాంకుమార్ లు ఇరువూరు సమక్షంలో సన్మానం చేసి స్వీట్లు తినిపించుకున్నారు.ఈ కార్యక్రమంలో కన్నెపల్లి మండల్ మెట్టుపల్లి ఆటో డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు...

## గండేపల్లి గ్రామ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా సుపరిపాలన తొలి అడుగులో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ





**కాకినాడ జిల్లా గండేపల్లి జూలై 11 (అఖండ భూమి న్యూస్):** ప్రజా సమస్యలను పరిష్కరించేందు కృషి చేస్తానని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. శుక్రవారం గండేపల్లి గ్రామంలోని వెంకన్న బాబు గుడి వీధి, శెట్టిబలిజిపేట ప్రాంతాల్లో ఎమ్మెల్యే స్థానిక నాయకులతో కలిసి సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లి కూటమి ప్రభుత్వం ఏడాదిపాలనలో చేపట్టిన అభివృద్ధి పనులు,అందించిన సంక్షేమ ఫలాల వివరాలను తెలియజేస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా శెట్టిబలిజిపేట కాలనీవాసులు తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రధాన సమస్య డ్రైనేజీ నీరు పోయే వీలు లేక దుర్గంధ భరితంగా తయారైందని స్థానికులు ఎమ్మెల్యేకు వివరించారు.అలాగే ఒకే ఇంట్లో ఎక్కువ మంది ఉంటున్నామని ఇళ్ల స్థలాలు, హౌసింగ్ లోన్లు ఇప్పించాలని విన్నవించుకున్నారు.అందుకు స్పందించిన ఎమ్మెల్యే సమస్యలన్నీ పరిష్కరించేందుకే ఈ పర్యటనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, పోతుల మోహనరావు, గండేపల్లి సొసైటీ చైర్మన్ కంటిపూడి సత్యనారాయణ, బొల్లం రెడ్డి రామకృష్ణ, వెలమాటి కాశి, కేతిన వెంకన్న చౌదరి, చాగంటి సత్యనారాయణమూర్తి, కంటిపూడి రామారావు, యి ప్పర్ల సురేష్, వెంపాటి రాజు, సుంకవిల్లి రమేష్, వెంపాటి సతీష్, చిటికెల కన్నబాబు, ఉప్పలపాటి సత్తిబాబు, ఆళ్ల సత్తిబాబు, పైలా వెంకన్న, లంజపల్లి రామకృష్ణ, చాగంటి కృష్ణమోహన్, బొల్లిన వేణుగోపాల్ చౌదరి, కంటిపూడి సతీష్, ముంగర విష్ణు, ముంగర సూర్యరావు, పోతుల బుల్లి దొర తదితరులు పాల్గొన్నారు.

## తాసిల్దార్ కార్యాలయంలో ప్రజా విజ్ఞప్తుల ప్రత్యేక పరిష్కార వేదిక




**కావలి జూలై 11 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన జలదంకిలో నీ తహసీల్దార్ కార్యాలయ ఆవరణలో గురువారం రెవిన్యూ పోలీసు శాఖ ఆధ్వర్యంలో ప్రజా విజ్ఞప్తుల ప్రత్యేక పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు.తాసిల్దార్ ప్రమీల, ఏ ఎస్ ఐ హరి బాబు లు ప్రజల వద్ద నుంచి అర్జీలు స్వీకరించారు.వ్యక్తి గత సమస్యల పరిష్కారాలు కోరుతూ కొందరు,గ్రామ సమస్యలు,చెరువు ఆక్రమణ తొలగించా లని అర్జీ లు వచ్చా యి. త్వరితగతిన పరిష్కరిస్తామని తాసిల్దార్, ఏ ఎస్ ఐ లు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో డిప్యూటీ తాసిల్దార్ జూలి యా బాయ్, సీనియర్ అసిస్టెంట్ శ్రీజ, సర్వేర్లు, వీఆర్వోలు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## క్రిష్ణగిరి సొసైటీ చైర్మన్ గా కెఈ శేషాద్రి



**క్రిష్ణగిరి జూలై 11 (అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రమైన క్రిష్ణగిరి సహకార సంఘం చైర్మన్ గా కెఈ శేషాద్రి శుక్రవారం పదవి బాధ్యతలు చేపట్టారు. టిడిపి సీనియర్ నాయకులు మాజీ ఉపముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి కుటుంబానికి సమీప బంధువైన కెఈ శేషాద్రిని తెలుగుదేశం పార్టీ అధిష్టానం క్రిష్ణగిరి సొసైటీ చైర్మన్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇందులో భాగంగా ఆయన మండల కేంద్రమైన క్రిష్ణగిరి సొసైటీ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ అధిష్టానం పత్తికొండ ఎమ్మెల్యే కేఈ శ్యాంబాబు తనపై నమ్మకం ఉంచి తనకు సొసైటీ చైర్మన్ గా పదవి ఇవ్వడం పట్ల ఆయన కృతజ్ఞతలు తెలిపారు. క్రిష్ణగిరి సొసైటీ పరిధిలో ఉన్న రైతులకు అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరిస్తానన్నారు.

## కోయిలకొండ సొసైటీ చైర్మన్ గా నక్క నాగరాజు



**క్రిష్ణగిరి జులై 11 ( అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని కోయిలకొండ సొసైటీ చైర్మన్ గా నక్క నాగరాజు పదవీ బాధ్యతలు స్వీకరించారు. చిట్యాల గ్రామానికి చెందిన నక్క నాగరాజుకు పత్తికొండ ఎమ్మెల్యే కెఈ శ్యాం బాబు సూచనల మేరకు తెలుగుదేశం పార్టీ అధిష్టానం కోయిలకొండ సొసైటీ చైర్మన్ గా నియమిస్తూ ఉత్తర్వులు జారీచేసింది. ఇందులో భాగంగా శుక్రవారం ఆయన కోయిలకొండ గ్రామంలో ఉన్న సొసైటీ కార్యాలయంలో అధ్యక్షులుగా పదవి బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి కోయిలకొండ సొసైటీ అధ్యక్షులుగా తనను నియమించడం పట్ల ఆయన తెలుగుదేశం పార్టీ అధిష్టానానికి పత్తికొండ ఎమ్మెల్యే కే ఈ శ్యాం బాబుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కోయిలకొండ సొసైటీ పరిధిలో ఉన్న ఆయా గ్రామాల రైతులకు అందుబాటులో ఉండి రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందించే సంక్షేమ పథకాలను సక్రమంగా అందేలా తగిన చర్యలు తీసుకుంటానన్నారు.

## శారదని కేతన్ బస్సులను విచారణ చేసి సీజ్ చేయాలని డి.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో మేడం గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది






**జూలై 11 (అఖండ భూమి న్యూస్):** ఈ వినతి పత్రాన్ని ఉద్దేశించి డి.ఎస్.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ధనాపురం ఉదయ్ మాట్లాడుతూ...... ఆదోని డివిజన్ లో ఉన్నటువంటి శారదనికేతన్ ప్రైవేట్ పాఠశాల బస్సు సీజ్ చేయాలని డి.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘంగా డిమాండ్ చేయగా, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మేడం గారు పదివేల రూపాయలు ఫైన్ తో సరి పెట్టడం ఏంటి....???? ఒకవేళ బస్సులో విద్యార్థులు ఉండి ప్రమాదం శతు విద్యార్థులకు ఏమైనా జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు....?? తక్షణమే శారదని కేతన్ బస్సుల పై విచారణ జరిపి బస్సు లో ఏమైనా లోపాలు ఉన్న డ్రైవర్ నిర్లక్ష్యం ఉన్న సీజ్ చేయాలి. లేదా బస్సులను నిలిపివేయాలి. డ్రైవర్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్నాడు. కనీసం యూనిఫామ్ కూడా వేసుకోలేదు. ఇలా ఇష్టానుసారంగా బస్సులు నడుపుతున్న పాఠశాలలను విచారణ చేసి సీజ్ చేయాలి. ఒకవేళ అందులో విద్యార్థులు ఉంటే ఏమైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు....?? శారదానికేతన్ యాజమాన్యం లేదా... ప్రభుత్వ అధికారులా....??? తక్షణమే శారదనికేతన్ ప్రైవేట్ పాఠశాల పై బస్సులు పై విచారణ చేసి బస్సులు ను సీజ్ చేయాలి అని డి.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘంగా డిమాండ్ చేస్తున్నాము.... ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు రఘు మండల కార్యదర్శి వినోద్ పాల్గొన్నారు...

## చింతలూరు కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ గా నల్లా వెంకటేశ్వరరావు(వెంకన్న).



**ఆలమూరు, జూలై 11 (అఖండ భూమి న్యూస్):** మండల పరిధిలోని చింతలూరు ప్రాధమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం(పిఏసిఎస్)కు త్రీమేన్ కమిటీ ని ప్రభుత్వం నియమించినది.అందులో భాగంగా త్రిమేన్ కమిటీ చైర్మన్ గా సంధిపూడి గ్రామానికి చెందిన జనసేన పార్టీ నాయకులు నల్లా వెంకటేశ్వరరావు(వెంకన్న),త్రీమేన్ కమిటీ సభ్యులు గా చింతలూరు గ్రామానికి చెందిన బుంగా చిన్నబ్బులు,సూర్యారావుపేట కు చెందిన కడలి నరేష్ లను నియమిస్తు ఉత్తర్వులు వెలువడ్డాయి.వీరికి పలువురు అభినందనలు తెలిపారు.

## ఘనంగా ప్రపంచ జనాభా దినోత్సవం






**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 11 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డిలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ జనాభా దినోత్సవ కార్యక్రమాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వీటిలో భాగంగా ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు...అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా వైద్య , ఆరోగ్య శాఖ అధికారి డా.చంద్రశేఖర్ , ఎం.హెచ్.ఎం.ప్రోగ్రాం ఆఫీసర్ డా.రాధిక , వైద్యాధికారి డా.సాయి ఈశ్వరి , వైద్య సిబ్బంది పాల్గొనీ ఈ సందర్భంగా మాట్లాడుతూ. . గర్భ ధారణ సమయ నిర్ణయం , సురక్షిత ప్రసవం గురించి చేపట్టవలసిన చర్యలు వివరించారు. కుటుంబ నియంత్రణ శాశ్వత పద్ధతులు , తాత్కాలిక పద్ధతుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించాలని సూచించారు.. కార్యక్రమంలో డి.ఎం.హెచ్.ఓ. డా.చంద్రశేఖర్, ప్రోగ్రాం ఆఫీసర్ డా.అనురాధ ,వైద్యాధికారి డా.సాయి ఈశ్వరి తో పాటు వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది నయీమ్ ఖాన్ , సురేష్, నాగభూషణం , మోనిక ,ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మకం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 11 (అఖండ భూమి న్యూస్):** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చారిత్రాత్మకమని, సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు జిల్లా ప్రధాన కార్యదర్శి అబ్రబోయిన స్వామి అన్నారు. బుధవారం రాష్ట్ర అసెంబ్లీలో 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తూ చట్ట బాధ్యత చేసిన కాంగ్రెస్ పార్టీ, ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలుపుతూ కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. ఇందిరా గాంధీ చౌక్ దగ్గర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహమ్మద్ షబ్బీర్ అలీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి బాణాసంచా కాల్చి మిఠాయిలు పంచి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి తీగల తిరుమల గౌడ్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇది చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించే రోజు అని, బీసీలు రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా లబ్ది పొందుతారన్నారు. ఎస్సీ వర్గీకరణ బిల్లు పాస్ అయినందున చాలా సంవత్సరాల కల నెరవేరిందని అన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకునే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని, స్వాతంత్రం వచ్చిన తర్వాత ఎన్ని ప్రభుత్వాలు వచ్చిన చెయ్యని పని కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందని ప్రజలు ఇది గమనించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు అనంతరెడ్డి, పట్టణ టౌన్ అధ్యక్షులు సీతారాం మధు, పల్లె రామస్వామి గౌడ్ , నల్లపు శ్రీనివాస్, ఐరన్ నరసయ్య,షమ్మీ, నయీమ్ , డైరెక్టర్ గోపాల్ రెడ్డి చాముండేశ్వరి ఆలయ చైర్మన్ ధర్మకర్తలు పెద్దిరెడ్డి సిద్ధారెడ్డి, పూల బోయిన రమేష్, అబ్రబోయిన రాజయ్య, వివిధ గ్రామాల అధ్యక్షులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

## డ్రై డే ఫ్రైడే కార్యక్రమం కి పరిశీలించిన ఎంపీడీవో





**బాల్కొండ నియోజకవర్గం జూలై 11 (అఖండ భూమి న్యూస్):** ప్రతి శుక్రవారం అన్ని గ్రామాల్లో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం- ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలను నిర్వహించాలి.. ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్భీమ్ గల్ మండలం బాబాపూర్ గ్రామంలో ఫ్రైడే డ్రై డే కార్యక్రమం లో భాగంగా ఈ రోజు ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం పరిశీలన. గ్రామంలో రోడ్స్ క్లీనింగ్ పిచ్చి మొక్కల తొలగింపు, మురికి కాలవల్లో పూడిక తీత, బ్లీచింగ్ పౌడర్ చల్లడం ఆంటీ లార్వా స్ప్రే. ఇంటి ఇంటికీ తిరుగుతూ ప్రతి శుక్రవారం ఇండ్ల లో నిలువ ఉన్నా నీటిని పారాపోయాలని అవగాహనా కల్పించారు.. కూలర్లు ఉన్న నీళ్లు ఉంచవద్దని నీళ్లు నిలువ ఉంటే దోమలు అందులో ఉంటాయని దోమలతో మలేరియా టైఫాయిడ్ డెంగీ జరాలు వచ్చే ప్రమాదం ఉంటుందని ఎంపీడీవో చెప్పారు కార్యక్రమం లో గ్రామపంచాయతీ సెక్రటరీ ప్రశాంత్ రాజేశ్వర్ పంచాయతీ సిబ్బంది బాబాపూర్ గ్రామానికి చెందిన ఆరోగ్య సిబ్బంది శివ కల లత ఆశ వర్కర్స్ ఆయా గ్రామాల %్రూ% లు ఆరోగ్య సిబ్బంది ఆశ లు %ఖఅఎ% లు అంగన్వాడీ %×ఖా% మహిళలు పాల్గొన్నారు

## భూమి శ్రీనివాస్, బనవత్ రాములు నాయక్ ఎక్స మ్మెల్సీ గారిని కలిసి భూ సమస్యలపై వినతి పత్రం



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 11 (అఖండ భూమి న్యూస్):** ఈ రోజు హైదరాబాద్ లో వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండరామిరెడ్డి గారిని మరియు సభ్యులు భూమి శ్రీనివాస్, బనవత్ రాములు నాయక్ %జుఇ వీశ్రీఎ% గారిని కలిసి భూ సమస్యలపై వినతి పత్రం ఇచ్చిన ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గాప్రసాద్ మరియు జిల్లా నాయకులు కె. రవీందర్, జె. గోపాల్, జె. మోహన్ రాజ్ గార్లు పాల్గొన్నారు . ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పంబల్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ జిల్లాలో ని భూ సమస్యలను పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరగా, వారు స్పందిస్తూ త్వరలోనే జిల్లాలో పర్యటించి సమస్యల పరిష్కారానికి ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని తెలుపడం జరిగింది

## స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ ద్వారా పేద కుటుంబాలకు ఆసరా

బోయ కౌలుట్లయ్య కుటుంబానికి రూ.2 లక్షల ఆర్థికసాయం

మార్గదర్శిగా ముందుకు వచ్చిన సుశీల నేత్రాలయ వైద్యశాల కంటి వైద్య నిపుణులు డా.సుధాకర్ రావు

జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూలు ప్రతినిధి జూలై 11 (అఖండ భూమి న్యూస్):** స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ ద్వారా పేద కుటుంబాలను ఆదుకోవడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్- మార్గదర్శి - బంగారు కుటుంబం కింద గోనెగండ్ల నివాసి బోయ కౌలుట్లయ్య అనే రైతు కుటుంబానికి కలెక్టర్ రూ.2 లక్షల చెక్ ను అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పేదల బతుకుల్లో వెలుగు నింపేలా స్వర్ణాంధ్ర పి4 ఫౌండేషన్ విధానాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు... గోనెగండ్లకు చెందిన బోయ కౌలుట్లయ్య పేదరికం వల్ల ఇబ్బందులు పడుతుండడంతో బంగారు కుటుంబం గా గుర్తించి మార్గదర్శిగా ముందుకు వచ్చిన సుశీల నేత్రాలయ వైద్యశాల కంటి వైద్య నిపుణులు డా.సుధాకర్ రావు ద్వారా ఆర్థిక సాయం చేయడం జరిగిందన్నారు.. 2 లక్షల రూపాయల డబ్బుతో పాడి గేదెలను కొనుగోలు చేసి జీవన ఉపాధి కల్పించుకోవాలని కలెక్టర్ కౌలుట్లయ్యకు సూచించారు.. మంచి పాడి గేదెలను చూసి ఇప్పించే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పశుసంవర్ధక శాఖ అధికారిని ఆదేశించారు.. మిగిలిన డబ్బుతో ఏవైనా లోన్ లు ఉంటే తీర్చేసుకుని వ్యవసాయం చేసుకోవాలని కలెక్టర్ రైతుకు తెలిపారు. బంగారు కుటుంబం గా గుర్తించిన కౌలుట్లయ్య కుటుంబానికి మార్గదర్శిగా సుశీల నేత్రాలయ వైద్యశాల కంటి వైద్య నిపుణులు డా.సుధాకర్ రావు గారు రూ.2 లక్షలు అందించడం అభినందనీయమని కలెక్టర్ డా.సుధాకర్ రావు గారిని అభినందించారు..అవకాశమున్న వారు ఈ విధంగా ముందుకు వచ్చి బంగారు కుటుంబాలకు ఆసరాగా నిలవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.. ఆర్థిక సాయమే చేయనక్కర్లేదని, బంగారు కుటుంబాలకు మెంటార్ గా విద్యా, ఉపాధి తదితర అంశాల్లో గైడెన్స్ ఇచ్చి వారికి తగిన సహకారం అందించవచ్చని కలెక్టర్ సూచించారు.. పారిశ్రామికవేత్తలు, వ్యాపారులే కాకుండా ఉద్యోగులు కూడా ముందుకు రావాలని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.. పీ-4ను జయప్రదం చేయడం ద్వారా ఆరోగ్యవంతమైన, సంతోషకరమైన, ఆర్థికంగా అభివృద్ధి చెందిన ఆంధ్రప్రదేశ్ నిర్మాణం సాధ్యమవుతందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో సుశీల నేత్రాలయ వైద్యశాల కంటి నిపుణుడు డా.సుధాకర్ రావు, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి శ్రీనివాసులు, జిల్లా వ్యవసాయ అధికారి వరలక్ష్మి పాల్గొన్నారు..

# సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సంక్షేమమే ప్రాధాన్యం.పి ప్రావీణ్య జిల్లా కలెక్టర్

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 11 (అఖండ భూమి న్యూస్):** సంక్షేమ వసతి గృహాల విద్యార్థుల సంక్షేమమే ప్రాధాన్యం... పి ప్రావీణ్య జిల్లా కలెక్టర్ మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం విద్యార్థులకు అందించాలి వసతి గృహ పరిసరాల పరిశుద్ధం పై శ్రద్ధ పెట్టాలి ఆహార నాణ్యతను ఎప్పటికప్పుడు తనిఖీ చేయాలి విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్ అందించాలి వసతి గృహాల సంక్షేమ అధికారులతో కలెక్టర్ సమీక్ష విద్యార్థులు మన భవిష్యత్తు అని వారికి నాణ్యమైన విద్యావాతవరణం కల్పించాల్సిన బాధ్యత సంక్షేమాధికారులదని జిల్లా కలెక్టర్ పి. ప్రావిణ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్లో ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీ సంక్షేమ శాఖలఅధికారులతో, జిల్లాలో వసతి గృహాల నిర్వహణ విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై విస్తృతంగా సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. వసతి గృహాలలో మౌలిక సదుపాయాల విషయమే ప్రత్యేక దృష్టి సారించినట్లు కలెక్టర్ తెలిపారు. వసతి గృహాలలో నీటి సరఫరా ,విద్యుత్ సౌకర్యం, పరిసరాల పరిశుభ్రత, మరుగుదొడ్లు ,మంచినీటి నాణ్యత, ఆరోగ్యకరమైన వాతావరణం వంటి అంశాలపై అధికారులకు స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చారు. ప్రతిరోజు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని ఆదేశించారు. ఆహార నాణ్యతను ఎప్పటికప్పుడు తనిఖీ చేసి మెనూను పాటించకపోతే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. విద్యార్థులకు సరైన సమయంలో పాఠ్యపుస్తకాలు నిబంధనలకు అనుగుణంగా యూనిఫాంలో అవసరమైన పాఠశాల సామాగ్రి అందించాలన్నారు .వసతిగృహాల్లో మరమ్మతులు చేపట్టాల్సిన మరమ్మతులు వివరాలు అందించాలని , పెండింగ్ పనులు వేగంగా పూర్తీ చేయాలనీ అధికారులను ఆదేశించారు . ఈ కార్యక్రమంలోఅదనపుకల్లెక్టర్ చంద్రశేఖర్ , సాంఘీక సంక్షేమాధికారి అఖిలేష్ రెడ్డి ,బీసీ సంక్షేమాధికారి జగదీష్ , మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి దేవుజా పాల్గొన్నారు.

## రాజకీయ కక్షతోనే ఓర్వలేకనే అక్రమ అరెస్టు చేయించారు..!



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 11 (అఖండ భూమి న్యూస్):** తన రాజకీయ ఎదుగుదల ఓర్వలేకనే తనపై కక్షపూరితంగానే తప్పుడు కేసులో ఇరికించి అక్రమ అరెస్టు చేయించారని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడ్డం చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. గురువారం బెయిల్ పై విడుదలైన తరువాత శుక్రవారం తన నివాసంలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన అరెస్టుకు సంబంధించి పలు విషయాలు వెల్లడించారు. గత నెల 30 న తిరుపతి వెళ్లి ఈ నెల 2 న కామారెడ్డికి తిరిగి వచ్చానని అన్నారు. ఈ నెల 3 న ఒక వెంచర్లో లభించిన జిలెటన్ స్టిక్స్, డిటోనేటర్ల కేసులో పట్టణ సీఐ నరహరి తనకు రాత్రి 8 గంటల 30 నిమిషాలకు ఫోన్ చేయగా, తాను పోలీస్ స్టేషన్ కు వెళ్లాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో తాను వెళ్లే సమయానికే ఏ ఎస్ పి చైతన్య రెడ్డి ఉన్నారని అన్నారు. ఈ కేసు విషయంపై పలు ప్రశ్నలు అడిగారని అందుకు బదులుగా తనకు ఆ వెంచర్ లో ఒక గుంట భూమి కూడా లేదని అందుకు సంబంధించిన డాక్యుమెంట్లు ఇవ్వడం జరిగిందని అన్నారు. అనంతరం రూరల్ సీఐ రామన్ పోలీస్ స్టేషన్ కి వచ్చి మీతో ఎస్పీ మాట్లాడతారని తనను ఒక ప్రైవేటు వాహనంలో ఎక్కించుకొని ఎస్పీ ఆఫీసు వైపు కాకుండా నేరుగా హైవే పైకి తీసుకెళ్లారని చెప్పారు.రాత్రి 12 గంటలకు తనను నేరుగా బాన్సువాడ ప్రాథమిక పాఠశాలలో కూర్చోబెట్టి మళ్లీ అవే ప్రశ్నలు వేసారని తెలిపారు. సుమారు 2 గంటల సమయంలో గవర్నమెంట్ వైద్యుల ఆధ్వర్యంలో వైద్య పరీక్షలు నిర్వహించి ఉదయం 3 గంటలకు బిచ్కుంద జడ్జి వద్ద హాజరుపరిచారని 6 గంటలకు నిజామాబాద్ సబ్ జైలుకు తరలించారని తెలిపారు. ఓ మాజీ కౌన్సిలర్ తనపై సోషల్ మీడియాలో తప్పుడు దుష్ప్రచారం చేస్తున్నారని చంద్రశేఖర్ రెడ్డి తెలిపారు. తనకు టిపిసిసి జనరల్ సెక్రటరీ పదవి వచ్చినప్పటి నుండి రాజకీయంగా జీర్ణించుకోలేక సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తూ తన పరువు ప్రతిష్ట లకు భంగం కల్పిస్తున్నారని అన్నారు. ఇలాంటి తప్పుడు ప్రచారం చేసిన వారికి సమయమే తగిన గుణపాఠం చెబుతుందని అన్నారు.

చట్టం, న్యాయం పై నమ్మకం ఉంది

తనకు చట్టం, న్యాయం పై నమ్మకం ఉందనీ, ఈ విషయాన్ని ఐజి కి ఫిర్యాదు చేస్తామని తెలిపారు. తమ అక్రమ అరెస్టు అంశంపై న్యాయపరంగా ముందుకు వెళ్తామని వివరించారు.

నాపై కుట్ర చేసిన వివరాలను అధిష్టానానికి ఫిర్యాదు చేశా..

రాజకీయంగా ఎదుగుతానని ఉద్దేశంతోనే నాపై ఒక నాయకుడి తోపాటు మరి కొంతమంది ప్రధాన పాత్ర ఉందని ఆయన అన్నారు. నాపై కుట్ర చేసిన వారిపై రాష్ట్ర అధిష్టానానికి పూర్తిస్థాయి సమాచారం అందించినట్లు తెలిపారు.

## సిఎస్ఆర్ నిధులు పారదర్శకంగా వినియోగించాలి: పి ప్రావీణ్య ,జిల్లా కలెక్టర్

సిఎస్ఆర్ నిధులు పారదర్శకంగా వినియోగించాలి:

పి ప్రావీణ్య ,జిల్లా కలెక్టర్.

సిఎస్ఆర్ నిధుల వినియోగానికి అభివృద్ధి కమిటీ ఏర్పాటు.

ప్రతి 15 రోజులకు ఒకసారి కమిటీ సమావేశమే

పనుల పురోగతిపై నివేదిక సమర్పించాలి.

జిల్లాలోని భారీ, మధ్యతరహా,. చిన్న పరిశ్రమలు జిల్లా అభివృద్ధికి తమ వంతు పాత్ర పోషించాలి.

సి ఎస్ ఆర్ నిధుల వినియోగానికి నిర్దిష్ట మార్గదర్శకాలు రూపొందించాలి

సిఎస్ఆర్ నిధులతో విద్యా వైద్య సౌకర్యాల మెరుపుకు ప్రత్యేక చర్యలు.



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 11 (అఖండ భూమి న్యూస్):** సి ఎస్ ఆర్ నిధులతో చేపట్టే పనుల్లో పారదర్శకత ఉండాలని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య అన్నారు. శుక్రవారం కలెక్టరేట్లో ని జిల్లా కలెక్టర్ పి ప్రావిణ్య తన ఛాంబర్ లో , జిల్లాలో సిఎస్ఆర్ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై పరిశ్రమల వైద్య ఆరోగ్యశాఖ విద్యాశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడారు. జిల్లాలోని భారీ మధ్యతర చిన్న పరిశ్రమలు జిల్లా అభివృద్ధి కోసం సి ఎస్ ఆర్ నిధులు అందజేస్తున్నాయన్నారు. నిధులతో జిల్లాలో చేపట్టే అభివృద్ధి పనుల కోసం అభివృద్ధి కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కమిటీ ప్రతి 15 రోజులకు ఒకసారి జిల్లాలో సిఎస్ఆర్ నిధులతో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించి ఇంకా చేపట్టాల్సిన పనులు పై నివేదిక సమర్పించాలని సూచించారు. ఈ కమిటీలో జిల్లా పరిశ్రమల శాఖ వైద్య ఆరోగ్యశాఖ విద్యాశాఖ మున్సిపల్ పంచాయతీరాజ్ శాఖ ల అధికారులు సభ్యులుగా ఉంటారన్నారు ఈ సందర్భంగా జిల్లాలో వైద్య ఆరోగ్యశాఖ విద్యాశాఖ లో సిఎస్ఆర్ నిధుల కింద చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై చర్చించారు.సిఎస్ఆర్ నిధులతో చేపట్టబోయే ప్రతి పనిని ముందుగా పరిశీలించి ఆమోదం తెలిపే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో మెరుగైన సౌకర్యాల కోసం సిఎస్ఆర్ నిధులు వెచ్చించాలన్నారు. విద్యాశాఖలో సి ఎస్ ఆర్ నిధులతో పాఠశాలల్లో శానిటేషన్ సౌకర్యాలు టాయిలెట్లు వంటి పనులు చేపట్టాలన్నారు .విద్యా ప్రమాణాలు పెంచే దిశగా భాగస్వామ్య సంస్థల సహాయంతో మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సిఎస్ఆర్ నిధుల తో చేపట్టే అభివృద్ధి పనులను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత అన్ని శాఖల అధికారులపై ఉందన్నారు . ఈ సమీక్షలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్ , సి పి ఓ బాలశౌరి , డి సి హెచ్ ఓ సంగారెడ్డి , జిల్లా వైద్యాధికారిణి గాయత్రీ దేవి , డి ఈ ఓ వెంకటేశ్వర్లు , పరిశ్రమల శాఖాధికారులు పాల్గొన్నారు .

## నియోజకవర్గ అభివృద్ధి విజన్ ప్లాన్ అమలుపై అధికారులు దృష్టి సారించండి





పీ4 కార్యక్రమం కింద మార్గదర్శులను గుర్తించాలి

రాష్ట్ర మైనార్టీ, న్యాయ, సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్

నియోజకవర్గ విజన్ కార్యాచరణ ప్రణాళిక రూపకల్పనకు చర్యలు తీసుకోండి

పేదరిక నిర్మూలనకు ప్రతి ఒక్కరు సమిష్టిగా కృషి చేయాలి

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి



విజన్ యాక్షన్ ప్లాన్ లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు కృషి చేయండి

**నంద్యాల అర్బన్ జూలై 11 (అఖండ భూమి న్యూస్):** స్వర్ణాంధ్ర-2047 విజన్ అమలులో భాగంగా నంద్యాల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు విశేష కృషి చేయాలని రాష్ట్ర మైనార్టీ, న్యాయ, సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండీ ఫరూక్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో స్వర్ణాంధ్ర-2047 విజన్ అమలులో భాగంగా నంద్యాల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ అమలుపై నిర్వహించిన సమావేశంలో రాష్ట్ర మైనార్టీ, న్యాయ, సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర మైనారిటీ, న్యాయ, సంక్షేమ శాఖ మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ మాట్లాడుతూ... స్వర్ణాంధ్ర-2047 విజన్ సాకారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీకారం చుట్టారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన సంవత్సరంలోనే అభివృద్ధి ఫలితాలు ఏ విధంగా ఉన్నాయో చూస్తున్నామన్నారు. జిల్లా అభివృద్ధి చెందాలంటే అధికారులు, ప్రజలు ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యమై గ్రామస్థాయి నుండి పట్టణ స్థాయి వరకు చేయి చేయి కలిపి పనిచేస్తే తప్పకుండా స్వర్ణాంధ్ర-2047 విజన్ సాధ్యమైతుందని తెలిపారు. నంద్యాల నియోజకవర్గంలో అవసరమైనన్ని వనరులు ఉన్నాయని వాటిని సక్రమంగా సద్వినియోగం చేసుకున్నట్లయితే తద్వారా సంపద సృష్టించి నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. పేదల బతుకుల్లో వెలుగును నింపేలా పీ4 విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తోందని పీ4 స్ఫూర్తిని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి పేదలు, ధనికుల మధ్య అంతరాలు తగ్గించేలా పీ4 విధానం అమలు చేయడం జరుగుతుందన్నారు. ఆగస్టు 15వ తేదీ నాటికి 15 లక్షల బంగారు కుటుంబాలను, లక్ష మంది మార్గదర్శులను గుర్తించేలా లక్ష్యంగా పెట్టుకుని ముందుకు వెళు తున్నామని ఈ లక్ష సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. జిల్లాలో గుర్తించిన బంగారు కుటుంబాలను దత్తత తీసుకునే మార్గదర్శుల ఎంపిక పూర్తి చేయాలన్నారు. పేదలకు సాయం చేయడంలో ఎంతో సంతృప్తి ఉంటుందని ఈ విజయాన్ని దృష్టిలో ఉంచుకొని మార్గదర్శకులు బంగారు కుటుంబాలను దత్తత తీసుకునేందుకు ముందుకు రావాలన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ జి .రాజకుమారి మాట్లాడుతూ.....స్వర్ణాంధ్ర-2047 విజన్ అమలులో భాగంగా నంద్యాల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ లో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు ప్రతి ఒక్కరూ విశేష కృషి చేయాలన్నారు. నంద్యాల నియోజకవర్గ అభివృద్ధికి సంబంధించి విద్యా, వ్యవసాయం, పాడిపరిశ్రమాభివృద్ధి, అలాగే వివిధ రంగాలలో అభివృద్ధి చెందిందుకు తీసుకోవాల్సిన అంశాలపై చర్చించారు. నియోజకవర్గంలో రైతులు ఏ ఏ పంటలు సాగు చేస్తున్నారు. పంటలకు సంబంధించి సాగునీరు, పంట దిగుబడి తదితర అంశాలపై వ్యవసాయ శాఖ అధికారులకు పలు సూచనలు సలహాలు ఇచ్చారు. వ్యవసాయ శాఖ అధికారులు తమ పరిధిలో ఏ ఏ పంటలు సాగు చేస్తున్నారు. ఎన్ని హెక్టార్లలో సాగు చేస్తున్నారు. ఎంత దిగుబడి వస్తుంది అనే విషయాలు ఎప్పటికప్పుడు తెలుసుకొని ఉండాలన్నారు.

Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559